



# విజయభాను






విశాఖపట్నం, మంగళవారం 16-04-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 187 పేజీలు : 8 వెల : 1 రూపాయి



## తెదేపా గెలుపు తథ్యం

- ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేందుకే మా పోరాటం
- ఓట్ల తొలగింపునకు ప్రతిపక్షాలు కుట్రపన్నాయి
- టెలికాన్ఫరెన్స్‌లో తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి సర్వే గెలిచేది తెలుగుదేశం పార్టీయే అన్నాయని, తెదేపా గెలుపు 1000 శాతం తథ్యమని ముఖ్యమంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ధీమా వ్యక్తంచేశారు. పార్టీ నేతలతో ఆయన సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 110-140 సీట్లు తెదేపా సాధిస్తుందనేది సర్వత్రా అభిప్రాయమని ఆయన అన్నారు. తెదేపా పోరాటం చేస్తోంది ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికేనని చంద్రబాబు స్పష్టంచేశారు. తెదేపా శ్రేణులన్నీ సంఘటితంగా పనిచేశాయని, అందుకే ఈ ఎన్నికలో తమ గెలుపు ఏకపక్షం అవుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. తెదేపా గెలుపును అడ్డుకోవడానికి అనేక కుట్రలు చేశారని, అయినా వాటన్నింటినీ సమర్థంగా ఎదుర్కొన్నామని చెప్పారు. తెలంగాణలో 25 లక్షల ఓట్లు తొలగించారని, ఏపీలో 8 లక్షల ఓట్లు తొలగించాలని కుట్రలు చేశారని తెలిపారు.

సకాలంలో స్పందించి ఓట్ల తొలగింపు కుట్రలను భగ్నం చేశామన్నారు. ఐపీ అడ్రస్‌లు ఇవ్వకుండా ఓట్ల దొంగలను కాపాడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. పోలింగ్ రోజు ఉదయాన్నే తరువాయి 2లో..

## ఐసీసీ ప్రపంచకప్‌నకు టీమిండియా



ముంబై: క్రికెట్ అభిమానులు ఎంతో కాలంగా ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఘడియ రానే వచ్చింది. ఈ ఏడాది మేలో ఇంగ్లండ్, వేల్స్ వేదికగా జరిగే ఐసీసీ వన్డే ప్రపంచకప్ బరిలోకి దిగే టీం ఇండియా ఆటగాళ్ల జాబితాను బీసీసీఐ సోమవారం ప్రకటించింది. ఈ మేరకు సోమవారం ఉదయం సుప్రీం కోర్టు నియమిత కమిటీ ఆఫ్ అడ్మినిస్ట్రేటర్స్(సీఓఏ) ప్రత్యేకంగా సమావేశమైంది. ముంబైలోని బీసీసీఐ క్రికెట్ సెంటర్‌లో జరిగిన ఈ సమావేశానికి జట్టు చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్, టీం కెప్టెన్ విరాట్ కోహ్లీ, చీఫ్ కోచ్ రవిశాస్త్రి సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

కాగా, 15 మంది ఆటగాళ్లతో నేడు ప్రకటించిన జట్టులో కెప్టెన్‌గా విరాట్ కోహ్లీ, వైస్ కెప్టెన్‌గా రోహిత్ శర్మ పేరును ప్రకటించారు. వీరితో పాటు ఎంఎస్ ధోనీని ప్రధాన కీపర్‌గా, సెకండరీ కీపర్‌గా దినేశ్ కార్తీక్‌ని జట్టులోకి తీసుకున్నారు. ఇక రిజర్వ్ ఓపెనర్‌గా కేఎల్ రాహుల్‌కి జట్టులో చోటు కల్పించారు.

ప్రధాన పేసర్లగా భువనేశ్వర్ కుమార్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీలను, స్పిన్నర్లుగా కుల్దీప్ యాదవ్, యుజవేంద్ర చాహల్‌లను తీసుకున్నారు.. విజయ్ శంకర్, కేదార్ జాదవ్, హార్దిక్ పాండ్యా, రవీంద్ర తరువాయి 2లో..

## నిర్భయ్ ప్రయోగం విజయవంతం



భువనేశ్వర్ : సబ్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి నిర్భయ్‌ను భారత్ విజయవంతంగా పరీక్షించింది. వెయ్యి కిలో మీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం ఉన్న ఈ క్షిపణిని ఒడిశా తీరంలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్టు రేంజ్ నుంచి విజయవంతంగా ప్రయోగించారు. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో డీఆర్‌డీవో రూపొందించిన నిర్భయ్ క్షిపణి.. 300 కిలోల వార్‌హెడ్‌ను మోసుకెళ్లగలదు.

టర్బోఫ్యాన్ లేదా టర్బోజెట్ ఇంజిన్‌తో ఇది ప్రయాణించనుంది. అత్యాధునిక నావిగేషన్ సిస్టమ్‌తో దూసుకెళ్లేలా దీన్ని రూపొందించారు.

## 18న తెలంగాణ ఇంటర్ ఫలితాలు

హైదరాబాద్ : తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల విడుదలకు తేదీ ఖరారైంది. ఈ నెల 18వ తేదీన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలను వెల్లడిస్తామని ఇంటర్ బోర్డు కార్యదర్శి అశోక్ ప్రకటించారు. నాంపల్లి విద్యాభవన్‌లో ఫలితాలను విడుదల చేస్తామని ఆయన చెప్పారు. ఇంటర్ ఫలితాల కోసం www.ntnews.com, http://results.cgg.gov.in/ వెబ్‌సైట్లను సంప్రదించొచ్చు.

## అడవులు అంటుకున్నాయి

తిరుమల: శేషాచల అడవుల్లో మంటలు అంటుకున్నాయి. ధర్మగిరి వేద పాఠశాల వెనుక వైపు మంటలు ఎగసిపడుతున్నాయి. తరువాయి 2లో..

## సైక్లోన్ మాక్ ఎక్సర్‌సైజ్‌ను విజయవంతం చేయండి

### డి ఆర్ ఓ గున్నయ్య

విశాఖపట్నం: ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు వాటిని అన్ని శాఖల సమన్వయంతో ఎదుర్కొని ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి గున్నయ్య పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో ఎన్ డి ఆర్ ఎఫ్ (నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) మరియు ఎ పి ఎస్ డి ఎం ఎ సంయుక్తగా నిర్వహించే సైక్లోన్ మాక్ ఎక్సర్‌సైజ్ సమావేశాన్ని జిల్లా రెవెన్యూ అధికారి నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి మండలం చేపలుప్పాడ గ్రామంలో మంగళవారం ఉదయం 8.30 నిమిషాల నుండి సైక్లోన్ మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహించుట జరుగుతుందని సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని జయప్రదం



చేయాల్సిందిగా విజ్ఞప్తి చేసారు. విపత్తులు సంబందించినపుడు ఎన్ డి ఆర్ ఎఫ్ సూచనల మేరకు సముద్ర తీర ప్రాంత లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలను గుర్తించి తరువాయి 2లో..

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

ఆహ్వానము



శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలం
విశాఖపట్నం జిల్లా.

శ్రీ స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవములు
మరియు చందనోత్సవము

తేది 16.04.2019 మంగళవారం
శ్రీ స్వామి వారి ఎదుర్కోలు ఉత్సవం
సాయంత్రం గం. 6.30 లకు

రథోత్సవము రాత్రి గం. 8.00 లకు

కళ్యాణోత్సవము రాత్రి గం. 9.30 ని.లకు

తేది 07.05.2019 మంగళవారం
శ్రీ స్వామి వారి చందనోత్సవము

కావున భక్తులందరూ విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించి - తరించ ప్రార్థన

శ్రీ సింహాద్రినాధుని నిత్య అన్నప్రసాద పథకానికి విరాళములు ఇవ్వండి - తరించండి

వ్యవస్థాపక ధర్మకర్త | కార్యనిర్వహణాధికారి

# ఈవీఎంల పనితీరు బాగోలేదు

- పనిచేసే ప్రభుత్వానికే ప్రజలు పట్టంకడుతున్నారు
- మహిళా ఓటర్లు టీడీపీవైపే ఉన్నారు
- స్వతంత్ర దర్యాప్తు సంస్థల్లో మోదీ, అమిత్ షా జోక్యం ఏమిటి?
- పోలింగ్ బూత్‌లలో వసతులు, మౌలిక సౌకర్యాలు కల్పించలేదు
- 125 సీట్లతో టీడీపీ గెలవబోతుంది: మంత్రి గంటా



విశాఖ సిటీ:ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎంల పనితీరు బాగోలేదని, సుమారు 30 శాతం యంత్రాలు పని చేయకపోవడంతో ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని మంత్రి గంటా శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం విశాఖ ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరాల టీడీపీ పాలనలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుదేనని, పని చేసే ప్రభుత్వానికే ప్రజలు పట్టం గడుతున్నారని గంటా ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలోని మహిళా ఓటర్లంతా టీడీపీ వైపే ఉన్నారని ఆయన అన్నారు.

125 సీట్లతో టీడీపీ గెలవబోతుందని మంత్రి గంటా శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ పనిచేసే ప్రభుత్వానికే ప్రజలు పట్టంకట్టబోతున్నారని వ్యాఖ్యానించారు. పోలింగ్ రోజు ఓటర్ల స్పందన ప్రజాస్వామ్యంపై వారి బాధ్యతకు నిదర్శనమన్నారు. ఏర్పాట్లలో లోపాలపై స్వయంగా ఎన్నికల కమిషనర్ ఒప్పుకున్నారని తెలిపారు. భద్రత ఇవ్వలేకపోయామని.. ఓట్లు గల్లంతు నిజమేనని ద్వివేది ఒప్పుకున్నారని వెల్లడించారు. 20 నుంచి 30 శాతం వరకూ ఈవీఎంలు ప్రారంభంలో పని చేయలేదని గుర్తుచేశారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో 37 వార్డు 209 బూత్‌లో అర్ధరాత్రి 2 గంటల వరకూ పోలింగ్ జరిగిందన్నారు. అధికారులను మార్చి రాష్ట్రంలో భయాన్ని సృష్టించారని ఆరోపించారు. ఓటర్లు ఇబ్బంది పడకూడదనే టీడీపీ పోరాటం చేస్తుందని స్పష్టంచేశారు.

దేశంలో రాజ్యాంగబద్ధంగా ఏసీబీ, సీబీఐ తదితర స్వతంత్ర దర్యాప్తు సంస్థల్లో మోదీ, అమిత్ షా జోక్యం ఎక్కువయిందని గంటా ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని బిజెపియేతర పార్టీలన్నీ ఏకపక్షం కావాలని, రానున్న రోజుల్లో బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ అభ్యర్థి శ్రీభరత్, నగర టీడీపీ అద్యక్షుడు ఎస్ఎ రెహమాన్, అధికార ప్రతినిధి బొడ్డేటి కాశీవిశ్వనాధ్, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్, సీనియర్ నాయకులు పట్టాభి, భరణికాన రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలరించిన లాఫింగ్ క్లబ్ హాస్య వల్లరి



అనకాపల్లి : స్థానిక గవరపాలెం పార్క్ సెంటర్ మళ్ళ జగన్నాధం కళ్యాణమండపంలో లాఫింగ్ క్లబ్ కార్యక్రమం ప్రేక్షకులకు ఎంతగానో అలరించింది ముందుగా ఇమ్మంది హర్ష అపర్ణ చేసిన కూచిపూడి నాట్యం ఎంతగానో ఆకట్టుకుంది.అనంతరం సన్నికంటి ఆదినారాయణ విజయగౌరి ఎన్టీఆర్ ఎఎన్ఆర్ డాన్స్ హంగామా అందరిని ఆకట్టుకుంది అనంతరం శ్రీ జగత్ క్రియేషన్ వెంకన్నపాలెం వారిచే మిదునం సాంగిక నాటిక నిర్వహించటం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ కెకెవిఎ నారాయణ రావు గారును లాఫింగ్ క్లబ్ అధ్యక్షలు మళ్ళ సురేంద్ర సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణ రావు మాట్లాడుతూ మళ్ళ సురేంద్ర ఆధ్వర్యంలో లాఫింగ్ క్లబ్ కార్యక్రమాలు ఎంత అద్భుతంగా నిర్వహస్తున్నారని ప్రేక్షకులు 3 గంటల పాటు ఎంతో ఆనందాన్ని పొందుతున్నారని భవి ష్యత్తులో కూడా సురేంద్ర మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి స్పాన్సర్ గా ఆడారి రాజశేఖర్, కాండ్రేగుల నాగప్రసాద్ గారు అందించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎల్‌జిటి సన్యాసి రావు, దొడ్డి నూక అప్పా రావు, డి.వి. కృష్ణారావు, దాడి త్రినాథ్ స్వామి (ఎఫ్ఎం బాబాయ్),కొణతాల పూర్ణచంద్రరావు, మళ్ళ భువన్,మళ్ళ సూరిబాబు, వినకోట బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గొలుగొండ : మంగళవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని గొలుగొండ ఎఇ నాగరాజు తెలిపారు. కేడిపేట సబ్‌స్టేషన్‌లో గల పాత ట్రాన్స్‌పార్మర్‌ను తొలగించి భారీ కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే విధంగా విద్యుత్ వైర్లపై తుప్పలను తొలగించే కార్యక్రమం కూడా చేపట్టడం జరుగుతుందని, దీంతో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని అధికారులు తెలిపారు. దీనికి ప్రజలు సహకరించాలని కోరారు

## 101 బిందెలతో నీళ్లాభిషేకం



రోలుగుంట : సోమవారం వర్షాలు కురవాలని కొవ్వూరు గ్రామంలో 101 బిందెలతో మరిడిమహాలక్ష్మికి నీలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ఎండలు అధికం కావడంతో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో తాగటానికి నీరు కూడా లేకపోవడంతో వర్షాలు కురుస్తాయని మరిడి మాంబకు నీలాభిషేకం చేస్తున్నామన్నారు. అనంతరం పాలాభిషేకం కూడా చేయనున్నామన్నారు. ఈ నెల 18న మరిడిమాంబ పండుగ నిర్వహిస్తున్నామన్నారు. ముందుగా ఈ రోజు గ్రామస్థులంతా ఏకమై 101 బిందెలతో నీలాభిషేకం చేశామన్నారు.

## బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు

### నర్సీపట్నం ఏఎస్పీ ఆరీఫ్‌హఫీజ్



నర్సీపట్నం : ఎన్నికలు ముగిసిన సందర్భంగా ఎవరైనా బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని నర్సీపట్నం ఏఎస్పీ ఆరీఫ్‌హఫీజ్ హెచ్చరించారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రజల సహకారంతో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందన్నారు. ఎవరైనా బెట్టింగులకు పాల్పడితే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ఎన్నికలకు ముందు బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, దాన్ని అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. వేసవికాలంలో అధికంగా దొంగతనాలు జరుగుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా శారదానగర్, శివపురం ప్రాంతాల్లో మరింత భద్రత కల్పిస్తున్నామన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశ పరీశ పరీక్షల్లో శ్రీ భవిష్య విద్యార్థుల ప్రతిభ



మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలకు ఎంపికైన విద్యార్థులు

నర్సీపట్నం : నర్సీపట్నం శ్రీ భవిష్య ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు ఎం.రూప వందితి, పి.లోహిత్, కె.నవీన్‌సాయి ఏపి మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశ పరీక్షలో వరుసుగా 2, 14, 18 ర్యాంకులు సాధించడం జరిగిందని కరస్పాండెంట్ వివి.నాగేశ్వరరావు, వివి.విజయ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థు లను అభినందించారు. పాఠశాల యాజమాన్యం వారి ప్రోత్సాహంతో ర్యాంకులు సాధించినట్లు విద్యార్థుల తల్లి దండ్రులు తెలిపారు.

## కౌన్సిలింగ్‌తో సమస్యలు పరిష్కరించండి: ఎస్పీ దామోదర్



విజయనగరం: జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ ఎం.ఆర్.దామోదర్ వ్యధ విభాగం నిర్వహించారు. దీనిలో జిల్లా నుంచి 15 ఫిర్యాదులు వచ్చాయి.రుగుబిల్లి మండలం పిట్టలమెట్ట గ్రామానికి చెందిన మేక వీరాస్వామి ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ తాను జగన్మోహన రావు అనే వ్యక్తి వద్ద నుండి కొంత భూమిని లీజుకు తీసుకొని, చెరుకును పండించినట్లు, సదరు వ్యక్తి తనకు ఇవ్వాల్సిన డబ్బులు, బ్యాంకు పుస్తకం ఇవ్వలేనట్లు, న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన జిల్లా ఎస్పీ అగ్రిమెంటును పరిశీలించి, ఫిర్యాదికి న్యాయం చేయాల్సిందిగా గరుగుబిల్లి ఎస్ఐనుఆదేశించారు. సాలూరుకు చెందిన భవానీ ఫిర్యాదు చేస్తూ తాను మరి కొంతమంది భాగ స్వామ్యులతో కలసి హెూటల్ నడుపుతున్నట్లు, వారితో వచ్చిన అభిప్రాయ భేదాలు కారణంగా, వారు కొంతమంది వ్యక్తులను హెూటల్‌కు పంపి, న్యూసెన్సు చేస్తున్నట్లు, న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీసదరు వ్యక్తులను పిలిపించి, న్యాయం చేయాల్సిందిగా సాలూరు పట్టణ ఎస్ఐను ఆదేశించారు. విజయనగరం పట్టణానికి చెందిన జమీలా తన కుమారుడు, కోడలు తనని సరిగ్గా చూడడం లేనట్లు, తనకు న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ ఇరువురికి కౌన్సిలింగు చేయాల్సిందిగా మహిళా పిఎస్ డిఎస్పీని ఆదేశించారు.గరుగుబిల్లి మండలానికి చెందిన రాజేశ్వరమ్మ తన భర్త మరణానంతరం తన పిల్లలుసరిగ్గా చూడడం లేనట్లు, న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ ఫిర్యాది పిల్లలును పిలిపించి, కౌన్సిలింగు చేయాల్సిందిగా గరుగుబిల్లి ఎస్ఐను ఆదేశించారు.తెర్లాం మండలంకు చెందిన నీలయ్య ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ తన ఇంటిని తీసుకోవాలనే లక్ష్యంతో లక్ష్మణ మరియు కొంతమంది చంపాలని ప్రయత్ని స్తున్నట్లు, వారి నుండి రక్షణ కల్పించాల్సిందిగా, న్యాయంచేయాల్సిందిగా తెర్లాం ఎస్ఐను ఆదేశించారు.గంట్యాడ మండలం రామవరంకు చెందిన శాంతి ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ తన భర్త విఆర్ఎగా పని చేస్తున్నట్లు, చెడు వ్యసనాలకు అలవాటు పడి, తమ కుటుంబాన్ని సక్రమంగా చూడడం లేదని, న్యాయంచేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ ఇరువురికి కౌన్సిలింగు నిర్వహించాల్సిందిగా గంట్యాడ ఎస్ఐను ఆదేశించారు. గజపతినగరంకు చెందిన భవానీ వర ప్రసాద్ రోడ్డుకు అడ్డంగా గోడను నిర్మించినట్లు, తాను ప్రశ్నించగా దాడులు చేస్తున్నట్లు, న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ విచారణ చేపట్టి, న్యాయం చేయాల్సిందిగా గంట్యాడ ఎస్ఐను ఆదేశించారు. ఫిర్యాదులపై సంబంధిత పోలీసు అధికారులతో ఫోనులో మాట్లాడి, వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను తనకు వెంటనే నివేదించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ నీలకంఠం పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## తెదేపా గెలుపు తథ్యం

ఈవీఎంలు మొరాయించేలా చేశారని, మిషన్ రిపేర్ వస్తే.. కొత్త మిషన్ పెట్టాలని పట్టుబట్టామని చంద్రబాబు తెలిపారు. వెంటనే శాంతి భద్రత సమస్యలు సృష్టించే కుట్రలు చేశారని ఆరోపించారు. భాస్కర రెడ్డి హత్య, స్పీకర్‌పై దాడి, మహిళా అభ్యర్థులపై దౌర్జన్యాలు చేశారని విమర్శించారు. తప్పులు చేసి ప్రజాతీర్పు కాలరాయాలని చూశారని దుయ్యబట్టారు. చెన్నై, షిర్డీ, బెంగళూరు, హైదరాబాద్ నుంచి భారీగా తరలివచ్చి తెదేపాకు అనుకూలంగా ఓటేశారని చెప్పారు. పెద్దఎత్తున తరలివచ్చి ఓటింగ్‌లో పాల్గొన్నవారికి అభినందనలు తెలిపారు.

వీవీ ప్యాట్‌లను తీసుకొచ్చిన ఘనత తెదేపాదేనని, ఎన్నికల సంఘంపై 15 ఏళ్లుగా తెదేపా పోరాడుతోందని చంద్రబాబు అన్నారు. ఈవీఎంలు వద్దని దేశంలోని అనేక పార్టీలు కోరాయని, ప్రజాస్వామ్యానికి పాతరేసి ఒక్క క్షమాపణతో సరిపెడతారా? అని సీఎం ప్రశ్నించారు. 50 శాతం వీవీ ప్యాట్ రశీదులు లెక్కించడానికి ఎందుకు అభ్యంతరమని ఆయన నిలదీశారు. తెలంగాణలో పోలైన ఓట్ల కన్నా, ఈవీఎంలలో ఓట్లు ఎక్కువ ఎలా వచ్చాయని ప్రశ్నించారు. గతంలో బ్యాలెట్ విధానంలో పోల్ అయిన ఓట్లన్నీ ట్యాలీ అయ్యేవని, టెక్నాలజీ వచ్చాక ట్యాలీ కావడం లేదన్నారు. గెలుపుపై భయంతోనే ఈవీఎంలపై తెదేపా పోరాటంగా దుష్ప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు.

## సైక్లోన్ మాక్ ఎక్సర్‌సైజ్‌ను విజయవంతం చేయండి

వారిని తుఫాన్ రక్షత షెల్టర్లకు తరలించడం తుపాన్ లో చిక్కుకు పోయిన క్షతగాత్రులకు సహాయ సహకారాలు అందించడం మెడికల్ క్యాంపులను నిర్వహించి ఫస్ట్ ఎయిడ్ నిర్వహించడం వారికి అవసరమైన మందులను అందించడం జరుగుతుందన్నారు.

పౌర సరఫరా శాఖల ద్వారా ఆహారాన్ని అందించడం, అంటువ్యాధులు ప్రభలకుండా శానిటేషన్, బ్లీచింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. ఆర్ అండ్ బి, పంచాయితీరాజ్, అగ్నిమాపక శాఖల సిబ్బంది రోడ్లు మరమ్మతులు, చెరువుల గండ్లు పడిన చోట పూడ్చడం, రోడ్లకు అడ్డంగా పడిపోయిన చెట్లు, విద్యుత్తు స్తంబాలను తొలగించడం చేయాల్సి ఉంటుందన్నారు. నేవీ, కోస్ట్ గార్డు సిబ్బంది సముద్రాల్లో మునిగిపోతున్న క్షతగాత్రులను రక్షించడం, మత్సకారులు చేపల వేటకు వెళ్లకుండా ముందుగా తెలియజేయడం, బోట్లు అలల ఉదృతికి కొట్టుకు పోకుండా ముందస్తు చర్యలు చేపట్టే విధంగా వారికి సూచించాలన్నారు.

గ్రామాలలో పాడి పశువులకు నష్టం వాటిల్ల కుండా మందులను అందుబాటులో వుంచాలన్నారు. వ్యవసాయానికి సంబందించి నష్టపోయిన పంటల వివరాలను సేకరించాల్సి ఉంటుందన్నారు. ప్రకృతి వైపరీత్యం సంబవించినపుడు, కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా మోనిటర్ చేస్తూ తగు సూచనలను అందజేయాలన్నారు.

ఈ సమావేశంలో నేవీ, కోస్ట్ గార్డు, బి ఎస్ ఎన్ ఎల్, రెవెన్యూ, పోలీస్, ఎస్ డి ఆర్ ఎఫ్, హోం గార్డు, ఫైర్, వైద్య ఆరోగ్య, జి.వి.ఎం .సి , ట్రాన్స్ పోర్టు, ట్రాన్స్ కో, ఆర్ డబ్ల్యు ఎస్, మత్స్య, పంచాయితీరాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, కలెక్టర్ కార్యాలయ డి సెక్షన్ సూపరింటెండెంట్ రత్నం తదితరులు పాల్గొన్నారు.

## అడవులు అంటుకున్నాయి

ఫైరింజన్లు ఇంకా ఘటనాస్థలికి చేరుకోకపోవడంతో మంటలు విస్తరిస్తున్నాయి. మంటలు ఒక్కసారిగా ఎగిసి పడడానికి కారణాలను అగ్నిమాపక శాఖ అధికారులు పరిశీలిస్తున్నారు. వంటశాల నుంచి ఎవరైనా నిప్పులు ఆర్పకుండా పడేసి ఉండవచ్చునని అనుమానిస్తున్నారు. లేదా ఎవరైనా ఆకతాయిలు నిప్పు అంటించి ఉండవచ్చునేమోనని కారణాలు వెతుకుతున్నారు.

## ఐసీసీ ప్రపంచకప్‌నకు టీమిండియా

జడేజాలను ఆల్ రౌండర్లుగా జట్టులోకి తీసుకున్నారు.

**టీం ఇండియా జట్టు**

విరాట్ కోహ్లీ (కెప్టెన్), రోహిత్ శర్మ, శిఖర్ ధవన్, కేఎల్ రాహుల్, విజయ్ శంకర్, ఎంఎస్ ధోనీ, కేదార్ జాదవ్, దినేశ్ కార్తీక్, యుజవేంద్ర చాహల్, కుల్దీప్ యాదవ్, భువనేశ్వర్ కుమార్, జస్ప్రీత్ బుమ్రా, హార్థిక్ పాండ్యా, మహ్మద్ షమీ.

## జన సేనపార్టీదే విజయం

**- పవన్ కళ్యాణ్, సుందరపు నిజాయితే జనసేనను గెలిపిస్తుంది**
**- సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చా**
**- జనసేనపార్టీ అభ్యర్థి సుందరపు విజయకుమార్**



అచ్యుతాపురం : యలమంచిలి నియోజకవర్గంలో జనసేనపార్టీ విజయం సాదిస్తుందని ఆ పార్టీ అభ్యర్థి సుందరపు విజయకుమార్ అన్నారు.

స్థానిక పార్టీ కార్యలయంలో విలేకర్ల సమావేశం నిర్వహిం చారు .గ్రామాలలో జనసేనపార్టీ కార్యకర్తలు ఉన్నారని , తన గెలుపుకు అహర్నిశలు కృషిచేసిన యువకులు ఉత్సాహంతో విజయం సాదించగలనని ధీమాను వ్యక్తం చేసారు .సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానని తాను ఎల్లపుడు ప్రజలతోనే ఉంటానని,

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానన్నారు . జనసేనపార్టీ అదినేత పవన్ కళ్యాణ్ ,సుందరపు నిజాయితే జనసేనను గెలిపిస్తుంది అన్నారు . అంతకముందు అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు .

ఈ సమావేశంలో పైల రామునాయుడు , లవుడు లోవరాజు ,కరెడ్ల సూర్యప్రకాష్,పెయ్యల గిరి , కట్టెంపూడి సతీష్ ,ఎరిపల్లి కిరణ్ ,చొప్ప శ్రీను తదితరులు ఉన్నారు.

## 32జడ్పీ స్థానాల్లో మనమే గెలవాలి : కేసీఆర్

**- సమన్వయంతో ముందుకెళ్లాలని దిశానిర్దేశం - ముగిసిన తెరాస కార్యవర్గం విస్తృతస్థాయి భేటీ**

హైదరాబాద్: తెలంగాణ భవన్‌లో తెరాస విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం ముగిసింది. గులాబీ దళపతి కేసీఆర్ నేతృత్వంలో జరిగిన ఈ కీలక భేటీలో జిల్లా, మండల పరిషత్ ఎన్నికలపై చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై నాయకులకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఆసిఫాబాద్ జడ్పీ ఛైర్‌పర్సన్‌గా కోవా లక్ష్మి పేరును ఖరారు చేశారు. మిగతా స్థానాల్లో పేర్లను తర్వాత ఖరారు చేయనున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 16 స్థానాలు గెలవబోతున్నామని కేసీఆర్ విశ్వాసం వ్యక్తంచేశారు.

**రెవెన్యూ చట్టంలో మార్పులు తప్పవు**

రెవెన్యూ, మున్సిపల్ శాఖలను ప్రక్షాళన చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా సీఎం నేతలకు వివరించినట్టు తెలుస్తోంది. రెవెన్యూ చట్టంలో సమూల మార్పులు తప్పవని సీఎం అన్నారు. రాష్ట్రంలో మొత్తం 32 జడ్పీ, 530కి పైగా మండల పరిషత్ స్థానాలను కైవసం చేసుకోవాలని కేసీఆర్ సూచించారు. ఒక్కో జిల్లా పరిషత్‌కు ఓ సీనియర్ నేతకు బాధ్యతలు అప్పగించారు. మండల పరిషత్‌లలో బాధ్యతలను ఆ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు చూసుకోవాలని సూచించారు. అభ్యర్థుల ఎంపిక, కార్యవర్గం ఏర్పాటు తదితర ప్రక్రియ పూర్తయ్యేవరకూ అవసరమైన ఏర్పాట్లన్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు.

# సీతారామ కల్యాణం ఆద్యంతం కమనీయం

## భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు .. భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు



డాబాగార్డెన్స్ :ఆంధ్ర యూనివర్సిటీ అవుట్ గేట్ డౌన్ లోని కోదండరామ స్వామి ఆలయంలో సోమవారం సీతారామ కళ్యాణం ఆలయ కమిటీ అధ్యక్షుడు వి. రాంబాబు ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఆలయంలో ప్రతి ఏటా శ్రీరామ నవమి వేడుకలను గ్రామ ప్రజల ,భక్తుల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నామన్నారు. మాట తప్పని గుణానికి శ్రీరామ చంద్రుడు ప్రతీకగా నిలుస్తారని ఆయన కొనియాడారు. మహిళా భక్తులు మాట్లాడుతూ తెలుగు సాంప్రదాయ పండుగలలో శ్రీరామనవమి ఘనమై నదని తెలిపారు. ఈ ఉత్సవాలులో భాగంగా సారే ఊరేగింపు, తిరు వీధి ఉత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణ పందిరాట మొదలుకొని ప్రతిరోజు మూలమూర్తులకు పంచామృతాభిషేకం, పుష్పార్చన, ధ్వజారోహణం తదితర ఘట్టాలను శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, ఆలయ కమిటీ ,గ్రామ పెద్దలు సత్యనారాయణ, రాజు, కుంకుటేశ్వర రావు, భాస్కర్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

***ఘనంగా శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు***

శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవములు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం యొక్క దత్తత దేవాలయం అగు శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో శ్రీ రామ పట్టాభిషేకం, చక్రస్నానం, పూర్ణాహుతి, వేదసభ, రదోత్సవము, ధ్వజ అవరోహణ నిర్వహించుట జరిగినది.

సాంస్కృతిక కార్యక్రమములు

సాంస్కృతిక కార్యక్రమములలో భాగంగా సోమవారం కె. నాగ చంద్ర విశాఖపట్నం వారిచే శాస్త్రీయ ప్రదర్శన భక్తులను ఎంతగానో ఆకట్టుకొన్నది. నేడు ఇ. లక్ష్మీబాయ, విశాఖపట్నం వారిచే భక్తి కీర్తనలు ఏర్పాటు చేయడమైనది.

అన్నప్రసాద వితరణ:

శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవములులో బాగంగా 300 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేయుట జరిగినది.

పై కార్యక్రమంలో ఉపకమీషనర్ కార్యనిర్వాహణాధికారి ఆర్. పుష్పనాధం ధర్మకర్తల మండలి చైర్మన్ జె. ప్రసాద్ రావు, ధర్మకర్తలు బి. సత్యరూపవాణి, వి, రామూర్తి, జి. సత్యవతి, బి. రవిశంఖర్, ఎన్. సత్తిరాజు, ఉపకార్యనిర్వాహక ఇంజనీరు సీహెచ్. వి. రమణ, సహాయ కార్యనిర్వాహణాధికారి వి. రాంబాబు, ఎస్. సూర్యకుమారి, సహాయ ఇంజనీరు కె. సూర్యనారాయణ మూర్తి, పర్యవేక్షకులు ఎన్.వి.వి.ఎస్.ఎస్.ఏ.ఎన్. రాజు, పి. శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నడకదారులు (పుట్‌పాత్)లను ఆక్రమించకుండా చూడండి

- పాల వ్యాపారికి రూ.5 వేల జరిమాన
- రెండు బోర్‌వెల్స్ సీజ్
- రోడ్ మార్జిన్లను సక్రమంగా నిర్వహించండి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: నడకదారులు (పుట్‌పాత్) ఆక్రమించకుండా చూడాలని జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్రపర్యటనలో నాలుగవ జోన్ యం.యస్.ఎఫ్-4 32వ వార్డులలో సోమవారం పర్యటించి పలు సూచనలు చేశారు. యం.యస్.ఎఫ్-4 సందర్శించి వాహనాలను సకాలంలో పీల్డ్‌కు పంపించాలని ఆదేశించారు. అదేవిధంగా డ్రెయిన్లు, గెడ్డలను సక్రమంగా శుభ్రపరచి మురుగు నిల్వ లేకుండా చూడాలని పేర్కొన్నారు. భవన నిర్మాణాలకు ప్లాన్ తప్పనిసరని, ప్లాన్ ప్రకారం నిర్మాణాలుండేలా చూడాలని ప్రణాళికా విభాగం టి.పి.ఓ ను ఆదేశించారు.

గేదెలను పెంచడం ద్వారా పరిసరాల పరిశు భ్రతకు భంగం కల్గించడం, బోర్‌వెల్ నీటిని అధికంగా వినియోగించడం వలన ఇబ్బందులెదరుర్కోంటున్నందున ఐదువేల జరిమాన, బోర్‌వెల్‌ను సీజ్ చేయాలని ఆదేశించారు.

అదేవిధంగా దోభికి చెందిన బోర్‌వెల్ వినియోగిస్తున్నందున పరిశిలించి అవసరమైతే సీజ్ చేయాలని పేర్కొన్నారు. రోడ్ మార్జిన్లను సక్రమంగా నిర్వహించాలని కోరారు.

శానిటరీ సిబ్బంది, సూపర్‌వైజర్లు సక్రమంగా కాలువలలో చెత్త తీసి, మురుగు నిల్వ లేకుండా చూడాలని పేర్కొన్నారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ రమణమూర్తి , ఇ.ఇలు చిరంజీవి, నరశింహారావు , ఏ.యం.ఓ.హెచ్ రాజేష్, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యాధునిక సిసి కెమెరాల ఏర్పాటు

నర్సీపట్నం: నర్సీపట్నం కొత్తగా 46 అత్యాధునిక కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఆటోమేటిక్ సిసి కెమెరాలుగా పిలవబడే వీటి వల్ల సిగ్నల్ క్రాసింగ్, రెడ్‌లైట్ జంపింగ్, వెహికల్ లెఫ్ట్ జరిగితే వెంటనే నెంబర్ ప్లేట్ కాప్చర్ చేసి సమీప పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందజేస్తాయి. ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్‌కాప్చర్ కామెరాలుగా పిలవ బడే వీటిని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వీటిని పెదబడ్డేపల్లి, అబీద్ సెంటర్, పాల్‌ఘాట్ సెంటర్ తదితర ప్రాంతాల్లో అమర్చుతున్నారు.

## ప్రధానోపాధ్యాయురాలికి ఉగాది పురస్కారం



నర్సీపట్నం: హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీలో జరిగిన ఉగాది పురస్కారాల కార్యక్రమంలో కొత్త కోటకు చెందిన శ్రీరాంనగర్ కాలనీ ఎంపిపి స్కూల్ హెడ్ మాస్టార్ పివిఎం. నాగజ్యోతి ఉగాది విశిష్ట పురస్కారాన్ని మాజీ గవర్నర్ రోసయ్య అందజేశారు. అదే విధంగా నాగజ్యోతి కుమార్తె కలగర్ల సాహితికి ఉగాది బాలపురస్కారం, ఎక్సలెన్సీ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ బంగారు పతకం ఇచ్చి అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రముఖులు హాజర య్యారు.

# మరిడిమాంబ అమ్మవారి ఉత్సవాలను విజయవంతం చేయండి



డాబాగార్డెన్స్: ఎన్నో వందల సంవత్సరాల నుంచి చిన్న వాల్తేర్ లోని రెల్లి వీధిలో వెలసియున్న శ్రీ మరిడిమాంబ అమ్మవారి మహోత్సవాలను ఈ సంవత్సరం జూన్ 23 నుంచి జూలై 7 వరకు గ్రామ ప్రజల, భక్తుల సహకారంతో ఘనంగా నిర్వహించనున్నట్లు. చిన్నవాల్తేర్ లోని హరి హర బాల రెల్లి యువజన సంఘం రిజిస్టర్డ్.65/1983 సంఘ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెల్లి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్. చెన్న గౌరీశంకర్ పేర్కొన్నారు. కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా తమ గ్రామ దేవతకు పేరు ప్రతిష్టలు నలుమూలలకు వ్యాపించి ఉన్నాయి అన్నారు. చుట్టుపక్కల జిల్లాల నుంచి ఎందరో భక్తులు అమ్మవారిని దర్శించి తరిస్తుంటారన్నారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు గారిని, విశాఖ మాజీ డిప్యూటీ మేయర్ మల్ల అప్పలరాజు ని, జీవీఎంసీ 17వ వార్డు టిడిపి పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి పోతన్నారెడ్డి ను, చిన్న వాల్తేరు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ చైర్మన్ గణ రమేష్, ఆలయ ట్రస్టీ కోన నాగేశ్వరరావు, 18 వ వార్డు సామాజిక కార్యకర్త కోన చిన్న రావు లను, మరికొంతమంది నగరానికి చెందిన ప్రముఖులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించనున్నామని, ఈ ఉత్సవాల్లో విద్యుత్ దీప అలంకరణలు, కోలాటం, సేవ గరిడి, ఆర్కెస్ట్రాలు, నేల వేషాలు, పగటివేషాలు, డాన్సులు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులను కూడా అందించనున్నామని రెల్లి వీధి కుల పెద్దలు చెన్న దాసు, కుప్పిలి నారాయణ రావు, చెన్నా నాగరాజు, ఆకుల గోవిందరావు, సాయి, చెన్నా కనకరత్నం, రమేష్, యన్. రామకృష్ణ, ఆకుల మూర్తి ఆకుల బాబురావు, మోహన్, కుప్పిలి ధర్మారావు చెన్నా రాజు, గణేష్ తదితరులు తెలిపారు.

# అనాథలకు బాసట వివేకానంద స్వచ్ఛంధ సంస్థ

- అన్నదాన పథకానికి రూ.55 వేలు విరాళం
- వృద్ధులకు చీరలు, దుప్పట్లు, టవల్స్ పంపిణీ



విశాఖపట్నం : నగరంలో ఎంతోమంది అనాథలకు, వృద్ధులకు, నిరుపేదలకు వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ బాసటగా నిలుస్తుందని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు కొనియాడారు. సోమవారం ఉదయం వివేకానంద ఆశ్రమానికి గంట్ల శ్రీనుబాబు రూ.55 వేలు విరాళాన్ని చెక్కు రూపంలో ఆ సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ జహీర్ అహ్మద్‌కు అందజేశారు. దీనితోపాటు వృద్ధులకు దుప్పట్లు, టవల్స్, మహిళలకు చీరలు శ్రీనుబాబు చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ ఎంతోమంది అన్నార్తులకు భోజనం పెట్టి వివేకానంద సంస్థ వారికి బాసటగా నిలుస్తుందన్నారు. దీనితో ఇక్కడ అన్నదానం నిర్వహించడం కోసం ప్రతిఏటా తనవంతు చేయూతనందిస్తున్నాన్నారు. అలాగే వృద్ధాశ్రమానికి ఇప్పటికే రెండు మంచాలు అందజేశానని, త్వరలో మరో రెండు మంచాలు అందజేయనున్నట్టు శ్రీనుబాబు వివరించారు. ఈ సందర్భంగా వివేకానంద సంస్థ సేవలను ఆయన ప్రశంసించారు. డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ వృద్ధాశ్రమానికి, అనాథాశ్రమానికి శ్రీనుబాబు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అందరి సహకారంతోనే వివేకానంద స్వచ్ఛంధ సంస్థ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. భవిష్యత్‌లో ఈ సంస్థను మరింత విస్తరించే దిశగా కృషిచేస్తామన్నారు. సంస్థ అధ్యక్షులు సురాడ అప్పారావు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

***సింహాచలం యూత్ అసోసియేషన్ గంట్లకు సన్మానం***

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉగాది పురస్కారం స్వీకరించిన జాతీయ జర్నలిస్టుల సంఘం గంట్ల శ్రీనుబాబును సింహాచలం యూత్ అసోసియేషన్‌కు చెందిన పలువురు యువకులు ఘనంగా సోమవారం సన్మానించి సత్కరించారు. ఇప్పటికే పలు రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి అవార్డులు స్వీకరించిన శ్రీనుబాబు సింహాచలం ప్రాంతానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గంట్ల కిరణ్‌బాబు, వరంబాబు, మజ్జి కోటేశ్వరరావు, సిరిపురపు కృష్ణ, సన్ని, తదితరులంతా పాల్గొన్నారు.

# విఎంఆర్‌డిఏ ఆధ్వర్యంలో వేసవి శిక్షణా తరగతులు

### 6 నుండి 16 సం.ల మధ్య బాల బాలికలు దరఖాస్తులు చేసుకోవచ్చు

### ఈ నెల 20 దరఖాస్తులకు ఆఖరు తేదీ .. మెట్రోపాలిటన్ కమిషనర్ బసంత్ కుమార్



విశాఖపట్నం: వి ఏం ఆర్ డి ఏ: వి ఏం ఆర్ డి ఏ ఆధ్వర్యంలో మే నెల 1 నుండి 31 వరకు ఒక నెల రోజుల పాటు వేసవి శిక్షణా తరగతులను నిర్వహించనున్నట్లు మెట్రోపాలిటన్ కమిషనర్ బసంత్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. డ్రాయింగ్/క్రాఫ్ట్ , లలిత సంగీతం, కూచిపూడి, వెస్టర్న్, జానపద నృత్యాలలో, వ్యక్తిత్వ వికాసం, యోగా/ఏరోబిక్స్, థియేటర్ ఆర్ట్స్(యాక్టింగ్), చెస్, స్కేటింగ్, కరాటే తదితర అంశాలలో ఈ శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. చిల్డ్రన్ అరెనా నందు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు శిక్షణా కార్యక్రమాలు ఉంటాయని, ఆయా రంగాల్లో అనుభవం కలిగిన శిక్షకుల ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, 6 సం. ల నుండి 16 సం.ల వయసు మధ్య గల బాల బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. దరఖాస్తులు వి ఏం ఆర్ డి ఏ చిల్డ్రన్ అరెనా నందు పొందగలరని తెలిపారు. నిర్ణీత దరఖాస్తు రుసుం 50/-రూ.లతో పాటు శిక్షణ రుసుం 500/- రూపాయలు మెట్రోపాలిటన్ కమిషనర్, వి ఏం ఆర్ డి ఏ అక్కౌంట్ కు ఐ.ఓ.బి ద్వారా చెల్లించాల్సి ఉంటుందన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులు ఏప్రిల్ నెల 20వ తేదీ లోగా చిల్డ్రన్ అరెనా నందు అందజేయాలని అన్నారు.

***వేసవి శిక్షణా తరగతులకు శిక్షకుల నుండి దరఖాస్తులు ఆహ్వానం:***

వి ఏం ఆర్ డి ఏ ఆధ్వర్యం లో మే నెల 1 నుండి 31 వరకు ఒక నెల రోజుల పాటు నిర్వహించనున్న వేసవి శిక్షణా తరగతులలో శిక్షణ ఇచ్చేందుకు అనుభవజ్ఞులైన శిక్షకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మెట్రోపాలిటన్ కమిషనర్ బసంత్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. శిక్షకు తమ బయోడేటా వివరాలతో పూర్తి చేసిన దరఖాస్తులను ఏప్రిల్ నెల 20వ తేదీ లోగా వి ఏం ఆర్ డి ఏ కార్యాలయంలోని 3వ అంతస్తు లో నున్న పి ఆర్ ఓ విభాగం లో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల లోపల అందజేయాలని అన్నారు ఎంపికైన వారికి తగు గౌరవ వేతనం అందజేయడం జరుగుతుందన్నారు.

## మలేరియా మందు పిచికారీకి చర్యలు

కొయ్యూరు: దోమల నివారణకు ఏసిఎం మందు పిచికారీని ప్రారంభించారు. మన్యంలో ఏటా రెండు సార్లు ఎంపిక చేసిన గ్రామాల్లో దోమల నివారణ మందును పిచికారీ చేస్తారు. దీనిలో భాగంగా మొదటి విడత ఏప్రిల్ 15 నుంచి మే 31 వరకు 45 రోజుల పాటు స్ప్రెయింగ్ చేస్తారు. గతంలో మన్యంలో అన్ని గ్రామాల్లో మందు పిచికారీ చేసేవారు. అయితే గడిచిన నాలుగు సంవత్సరాల నుంచి ఏ గ్రామంలో అయితే రెండు మలేరియా, పాజిటివ్ కేసులు నమోదయ్యాయో అక్కడ మాత్రమే పిచికారీ చేసే విధంగా ఆదేశాలు ఇచ్చారు. దీంతో 2,505 గ్రామాల్లో మాత్రమే పిచికారీ చేయనున్నారు. రెండు విడతలుగా నిర్వహించే పిచికారీకి రూ.50లక్షలు ఖర్చవుతాయి. రెండో విడత జూలై 15 నుంచి ప్రారంభించి, ఆగస్టు 31 నాటికి పూర్తి చేస్తారు. మొదట్లో మందు పిచికారీని కాంట్రాక్ట్‌కు ఇచ్చేవారు. హరినారాయణన్ పివోగా పని చేసిన కాలంలో పంచాయతీల వారీగా యువకులకు శిక్షణ ఇచ్చి పిచికారీ చేయించారు. దీంతో త్వరితగతిన పూర్తయ్యేది. అయితే వారికి ఇవ్వాల్సిన డబ్బులు సకాలంలో ఇవ్వకపోవడంతో ఎవరు పిచికారీ చేసేందుకు ముందుకు రాని పరిస్థితి. కొయ్యూరు మండలంలో ఐదు పిహెచ్‌సిల పరిధిల పరిధిలో 210 గ్రామాల్లో సోమవారం నుంచి పిచికారీ చేపడుతున్నట్టు మలేరియా సబ్ యూనిట్ అధికారి టి.నాగేశ్వరరావు తెలిపారు. మే 31 నాటికి దీనిని పూర్తి చేస్తామని చెప్పారు. ప్రతీ ఒక్కరూ వారి ఇంటి లోపల, బయట కూడా విధిగా పిచికారీ చేయించుకోవాలని, దీని వల్ల దోమల నివారణ సాధ్యమౌతుందని చెప్పారు.

## టమాటా రైతుల్లో ఆనందం

గొలుగొండ: టమాటా ధరలు నాలుగు రోజుల నుంచి రైతులకు సిరులు కురిపిస్తున్నాయి. వారం కిందట 30 కేజీల తొట్టెకు రూ.250 మించి వచ్చేది కాదు. ప్రస్తుతం అదే బరువున్న పండ్ల పరిమాణం, నాణ్యతనపు బట్టి రూ.750 నుంచి రూ.850కు పెరిగింది. ఒక్కసారిగా మూడు రెట్లు సొమ్ము చేతికి రావడంతో రైతుల ముఖంలో ఆనందం కనిపిస్తుంది. ఈ సీజన్ ఇంకో నాలుగు వారాల్లో ముగుస్తుంది. అరెకరం పొలంలో రోజుకు కనీసం ఐదు తొట్టెలకు తగ్గకుండా కోతకు వస్తాయి. ఈ ధరలు ఇలానే కొనసాగితే గడిచిన రెండు నెలల్లో వచ్చిన నష్టాలు పోయి అదనంగా రూ.10వేలకు పైగా రాబడి వస్తుందని రైతులు అంచనా వేస్తున్నారు.

### ఠారెత్తిస్తున్న ఎండలు

నాతవరం: ఎండలు ఠారెత్తిస్తున్నాయి. దీంతో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడ్డారు.

ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ వేడిమి తట్టుకోలేక ఇబ్బందులు పడ్డారు. దీంతో రోడ్లన్నీ నిర్మానుషంగా మారాయి. ప్రధానంగా ప్రయాణికులు ఎండ తీవ్రతకు అల్లాడిపోయారు. రానున్న రోజుల్లో ఎండ తీవ్రత పెరిగే అవకాశం ఉందని వృద్దులు, చిన్నారులు జాగ్రత్తలు పాటించాలి.

# మరుపాక మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలో విద్యార్థుల ప్రభంజనం



రావికమతం: మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల చిలకవానిపాలెం విద్యార్థులు మరుపాక మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు. 11 మంది ప్రవేశ పరీక్ష రాశారు. అందరికీ మంచి ర్యాంకులు వచ్చాయి. వీరిలో మత్స సాయిలక్ష్మి 3వ స్థానం, కోళ్ల రేవతి 5వ స్థానం, ముచ్చకర్ల సాయిగణేష్ 7వ స్థానం, జి.శివశంకర్ 12వ స్థానం, ఎం.చంద్రశేఖర్, 13వ స్థానంమత్స వైష్ణవి 16వ స్థానం, ఎం.నందిని 18వ స్థానం, ఎస్.మౌనిక 23వ స్థానం ఆర్.గాయత్రి 29వ స్థానం, ఎం.హేమసుందరి 31వ స్థానం, ఎం.మణికంఠ 34వ స్థానం సాధించారు. 5వ తరగతి ఉపాధ్యాయులు వైడిజి.సాగర్, ప్రధానోపాధ్యాయులు సిహెచ్.తిరుపతిరావు, కె.భాస్కరరావు, సిహెచ్.రాజేశ్వరరావు, ఎంఇఒ కాగిత అప్పారావు వీరిని అభినందించారు.

# జివిఎంసి గ్రీవెన్సుకు 91 పిర్యాదులు

విశాఖపట్నం, ఏప్రిల్ 15 :- జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 91 ఫిర్యాదులు అందాయి. జివియంసి కమిషనర్ హరినారాయణన్ ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 91 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 20 ఫిర్యాదులు అందాయి. ఒకటవ జోన్‌కు సంబంధించి 4 , నాలుగవ జోన్‌కు సంబంధించి 2, ఐదవ జోన్‌కు సంబంధించి 60, ఆరవ జోన్‌కు సంబంధించి 4, అనకాపల్లి జోన్‌కు సంబంధించి ఒకటి ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 16 , ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 2, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 28, అదనపు కమిషనర్ (జనరల్)/ సి సెక్షన్ విభాగానికి సంబంధించి రెండు, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 31, యుసిడి విభాగానికి సంబంధించి రెండు, ఇతరులకు సంబంధించి 10 పిర్యాదులు అందాయి.

## డయల్ యువర్ కమిషనర్‌కు 13 ఫిర్యాదులు

విశాఖపట్నం :- జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 13 ఫిర్యాదులు అందాయి. ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి రెండు, మూడవ జోన్‌కు సంబంధించి మూడు, నాలుగవ జోన్‌కు సంబంధించి రెండు, ఐదవ జోన్‌కు సంబంధించి ఒకటి, ఆరవ జోన్‌కు సంబంధించి ఐదు, ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.


ఈస్ట్ కోస్ట్ రైల్వే

e-T-SrDME-WAT-106-2019

విశాఖపట్నం డివిజన్ యొక్క OEC వ్యాగన్ డిపో ... పనులు రెండు సంవత్సరాల కాలం పాటు నిర్వర్తించుట.

(₹) 1,50,50,739.60

(₹) 2,25,300.00

(₹) 5,900.00

24 (ఇరవైనాలుగు) నెలలు

07.05.2019 1500 గంటలు

http://www.ireps.gov.in

PR-30(K)/19-20

సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీరు, వాల్తేరు

# విజయభాను

## సంపాదకీయం

### రాజకీయ అపరిపక్వత

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అమేథీతో పాటు మరో (సురక్షిత) స్థానం నుంచి కూడా లోక్‌సభకు పోటీ చేయాలని నిర్ణయించుకోవడంలో ఆశ్చర్యమేమీ లేదు. కాంగ్రెస్ పార్టీని పునరుద్ధరించాలని, కేంద్రంలో అధికారం చేపట్టాలని కోరుకుంటున్నప్పుడు, కనీసం తన కోసం ఒక భద్రమైన స్థానాన్ని వెదుక్కోవడంలో తప్పేమీ లేదు. కానీ ఆయన కేరళలోని వాయనాడ్ నియోజకవర్గాన్ని ఎంచుకోవడంతో పాటు అందుకు చెబుతున్న కారణాలు కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలకు, శ్రేయోభిలాషులకు కూడా ఆమోదయోగ్యంగా లేవు. దక్షిణ భారతదేశ ఆకాంక్షలు తీర్చడానికే రాహుల్ గాంధీ వాయనాడ్‌ను ఎంచుకున్నారని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ఈ నియోజకవర్గం కర్ణాటక, తమిళనాడు సరిహద్దు ప్రాంతంలో ఉన్నందు వల్ల ఆయన పోటీ ప్రభావం దక్షిణాది అంతటా ప్రసరిస్తుందని కూడా అంటున్నారు. నిజానికి దేశ సమగ్రత దృష్ట్యా, నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాల ఆకాంక్షలను తీర్చాలనే ఉద్దేశమే ఉంటే రాహుల్‌గాంధీ ఈశాన్యం నుంచి పోటీ చేయాల్సింది. దక్షిణాది రాష్ట్రాలకు రాహుల్ వచ్చి ఉద్ధరించాల్సిన అవసరమేమీ లేదు. రాహుల్ వాయనాడ్‌ను ఎంచుకోవడానికి కారణాలు వేరే ఉన్నాయనేది స్పష్టం. రాహుల్ గాంధీ అమేథీకే పరిమితం కాకుండా, మరో సురక్షిత స్థానాన్ని ఎందుకు ఎంచుకోక తప్పని పరిస్థితి ఏర్పడ్డది. సోనియాగాంధీ నియోజకవర్గమైన రాయ్‌బరేలీలో కానీ, రాహుల్ ప్రాతినిధ్యం వహిస్తున్న అమేథీలో కానీ జరిగిన అభివృద్ధి నామమాత్రమే. యూపీలోని అత్యం త పేదరికం తాండవిస్తున్న ఝాన్సీ, ఎటావా వంటి ప్రాంతాల కన్నా ఈ నియోజకవర్గాలు వెనుకబడి ఉన్నాయి. విద్య మొదలుకొని, విద్యుత్ వరకు సామాజికాభివృద్ధి సూచికలు ప్రజల దయనీయ మైన స్థితిని వెల్లడిస్తున్నాయి. పార్లమెంటులో నలభైకి పైగా స్థానాలు మాత్రమే కలిగిఉండి, ప్రతిపక్ష హోదా కూడా పొందలేకపోయిన కాంగ్రెస్ పార్టీ బీజేపీకి ప్రత్యామ్నాయంగా మారి, అధికారానికి రావాలని ప్రయత్నిస్తున్నది. ఈ దశలో రాహుల్ గాంధీ అపరిపక్వతతో తప్పటడుగులు వేయడం వల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టం కలుగడమే కాకుండా, వ్యక్తిగతంగా ఆయన నాయకత్వ పటిమ ప్రశ్నార్థమవుతున్నది. పార్లమెంటు ఎన్నికలలో సోనియా, రాహుల్ విజయం సాధిస్తున్నప్పటికీ, అసెంబ్లీ ఎన్నికలలో ఆ పార్టీ అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో విజయం సాధించకపోవడం గమనార్హం. రాష్ట్రంలోని బలమైన రాజకీయ పక్షాలతో లోపాయికారి అవగాహన మేరకే ఈ ఇరువురు ప్రముఖులు గెలుస్తున్నారే తప్ప, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌పార్టీ బలహీనం గా ఉన్నది. 2017 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ను పరిశీలిస్తే కాంగ్రెస్ పరిస్థితి తెలిసిపోతుంది. రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానం పరిధిలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో- మూడింటిలో కాంగ్రెస్ ఓడిపోయింది. రెండు బీజేపీ గెలుచుకోగా, ఒకటి సమాజ్‌వాది పార్టీ చేతిలో ఉన్నది. హర్‌చంద్‌పూర్ స్థానంలో స్వల్ప మెజారిటీతో గెలిచిన రాకేశ్ సింగ్ కాంగ్రెస్‌ను వదిలి బీజేపీ తో సన్నిహితంగా ఉంటున్నారు. ఇక అమేథీ లోక్‌సభ స్థానం పరిధిలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలుచుకున్నది ఒక్కటే. మూడు బీజేపీ, ఒకటి సమాజ్‌వాది పార్టీ దక్కించుకున్నాయి. రెండు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ రెండవ స్థానంలో కూడా లేదు. అసెంబ్లీ ఎన్నికలలో పోలింగ్ సరళి ప్రకారం-రాయ్‌బరేలీలో కాంగ్రెస్‌కు బీజేపీపై 30 వేల ఓట్ల ఆధిక్యం ఉన్నది. కానీ అమేథీలో కాంగ్రెస్‌పై బీజేపీకి లక్షా తొమ్మిది వేల ఆధిక్యం ఉన్నది. రాయ్‌బరేలీ, అమేథీ లోక్‌సభ నియోజవర్గాల్లోని పది అసెంబ్లీ స్థానాల్లో ఆరింటిని గెలుచుకున్న బీజేపీ కాంగ్రెస్‌ను ఖాళీ చేయాలనే పట్టుదలతో చేరికలను ప్రోత్సహిస్తున్నది. ఈ పరిస్థితుల్లో మిత్రపక్షాలైన సమాజ్‌వాది, బీఎస్పీలతో రాహుల్ గాంధీ సత్సంబంధాలను నెలకొల్పుకోవలసింది. కానీ ఎస్పీ-బీఎస్పీ కూటమిని దెబ్బకొట్టాలనే లక్ష్యంతో ప్రియాంకను, జ్యోతిరాదిత్య సింధియాను రంగంలోకి దింపారు. కాంగ్రెస్ నాయకత్వం రెచ్చగొట్టే ప్రకటనలను చేసింది. ఈ నేపథ్యంలో రాయ్‌బరేలీ, అమేథీలలో ఎస్పీ, బీఎస్పీ పరోక్ష మద్దతు అనుమానాస్పదంగా మారింది. అమేథీలో పరిస్థితి వల్ల రాహుల్ మరోచోటికి తరలిపోవడంలో తప్పేమీ లేదు. కానీ తాము ఇటీవల అధికారంలోకి వచ్చిన రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోని ఏదైన బలమైన స్థానాన్ని ఎంచుకొని బీజేపీతో తలపడితే బాగుండేది. దేశవ్యాప్తంగా బీజేపీని ఢీకొనే నాయకుడిగా గుర్తింపు లభించేది. దక్షిణాది నుంచే పోటీ చేయదలుచుకుంటే కర్ణాటకలోని ఏదో ఒక స్థానంలో బీజేపీని ఎదుర్కొంటే బాగుండేది. కానీ ఇవన్నీ వదిలి వామపక్షం బలంగా ఉన్న కేరళలో పోటీ చేయడం వ్యూహాత్మకంగా తప్పుడు నిర్ణయంగా కనిపిస్తున్నది. సార్వత్రిక ఎన్నికల అనంతరం అవసరమైతే వామపక్ష మద్దతు పొందే అవకాశాన్ని కాపాడుకోవలసింది.

# గ్రేటర్ ఎన్నికలకు సమాయత్తంకండి

**కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చిన రాష్ట్ర మహిళాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి**



విశాఖ సిటీ : రాబోవు గ్రేటర్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా సైనికులవలే పని చేసి గ్రేటర్ విశాఖలో అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి, అన్ని స్థానాలనూ కైవశం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, నగర పార్టీ ఇన్‌ఛార్జ్ ప్రెసిడెంట్ పేడాడ రమణి కుమారి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నగర సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సంకు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమీక్షా సమావేశంలో రమణి కుమారి మాట్లాడుతూ మహా విశాఖ నగర పాలక సంస్థ (జివిఎంసి) ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య పాత్రను పోషించి మేయర్ స్థానాన్ని అధిష్టించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆమె కోరారు. వార్డు స్థాయి నాయకులంతా సమన్వయంతో పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. గ్రేటర్ పరిధి పెంపుదలలో భాగంగా వార్డుల విభజనతో మరిన్ని స్థానాలు పెరిగే అవకాశము న్నందున పార్టీ అభివృద్ధి కొరకు కష్టించి పని చేసే వారం దరికీ అవకాశాలు దొరుకుతాయని ఆమె తెలియజేశారు. వార్డు స్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకుని అన్ని అనుబంధ సంఘాల వారితో సమన్వయంగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, వేగి వెంకటేష్, కవి, వజ్జిపర్తి శ్రీనివాస్, భరత్, సింకా, గొల్లకోట సుబ్బారావు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చేయాలి



విజయనగరం : సమయానుకూలంగా త్రాగునీరు సరఫరా చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్. వర్మ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. త్రాగునీటి సరఫరాపై సోమవారం తన చాంబర్‌లో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎస్.ఎస్.వర్మ మాట్లాడుతూ రెండురోజుల వ్యవధిలో ప్రతీవార్డుకు సమయానుకూలంగా త్రాగునీటిని సరఫరా చేయాలని సూచించారు. గడిగెడ్డ నీరు అందుబాటులోకి రావడంతో పట్టణంలో త్రాగునీటి సమస్యకు కొంతమేర పరిష్కారం లభించిందన్నారు. అలాగే కొళాయిలు ద్వారా నీరు సరఫరా కాని ప్రాంతాల్లో ట్యాంకర్లు ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు. ప్రతీరోజు ఉదయం 5.30 గంటలకు ట్యాంకర్లు బయలుదేరాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు ప్రతీరోజు త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించాలని సూచించారు. అనాధికారికంగా మోటార్లు ఏర్పాటుచేసి నీటి చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరా వివరాలను తెలియజేసేందుకు ఒక కాల్‌సెంటర్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే ముందస్తుగా ప్రజలకు సమాచారం అందజేయాలని సూచించారు. అలాగే పట్టణంలో బోర్లు మరమ్మతులకు అవసరమైన మెటీరియల్‌ను సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పెద్దచెరువు నీటిని ట్యాంకర్లు ద్వారా మొక్కలకు సరఫరా చేయాలని సూచించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న రోడ్ల విస్తరణ, పైపులైన్ మార్పు పనులకు అధికప్రాధాన్యత ఇచ్చి త్వరగా పూర్తయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, నాణ్యత లోపించిన పనులకు బిల్లులు నిలుపుదల చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇ మత్స్యరాజు, డిఇలు వంశీ, అప్పారావు, ఏఇలు శ్రీనివాస్, సుమన్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.



*జిల్లా అదనపు కలక్టర్ -2 ఎం. వెంకటేశ్వర్ రావు వినతి పత్రం సమర్పించిన రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్ర రావు నగర పార్టీ అధ్యక్షు లు వంశీ కృష్ణ శ్రీనివాస్ పార్టీ అభ్యర్థి లు ద్రోనం రాజు శ్రీనివాస రావు, శ్రీమతి జి మాధవి , తిప్పలు నాగి రెడ్డి , పార్టీ ఇన్ ఛార్జ్ శ్రీ సుధాకర్ , కుంభా రవి బాబు , పక్కి దివాకర్ , నాయుకుల బొన్ని శివ రామ కృష్ణ , చక్క శేఖర్ , శ్రీధర్ తదితర పాల్గొన్నారు.*

## కవి సమయం

### తెలుగు భాష

ప్రేమ చూపు మాటలతో తెలుగు భాష
తెనుగు పదాలల్లికతో చనువులాట
తేట తెలుగు కదలికలు నదములుగ
తెలుగువారి నోట పదములు బాగ.
ప్రతి యింట వారు ఆరాధన తెలుగు తల్లిని
ప్రతి ఊరువారు భాషించే తెలుగు భాషని
రాత - మాట- పాటలు తెలుగు కళలుగ
తోరణాలు తోవలు - తెలుగు ముంగిట.
శ్రీ కృష్ణ దేవరాయ తెలుగు సేవ
మొల్లరాతలో తెలుగు మధురం
భావకవిత స్వరాలు దేవులపల్లి
తెలుగుపాట తీపిదనం సి.నా.రె.
కూడికతో అక్షరాలు కుమ్మరించి
కలంపట్టి చేతితో అక్షరపట్టి
రాతిని మలిచి ప్రాణం పోసే
అమరశిల్పి జక్కన చార్య.
అచ్చ తెలుగు రూపకాలు
రంగుల తైలం
కుంచునుండి జారాడె బొమ్మల రూపం

రచన: మజ్జి శ్యామసుందరరావు

## పంచాంగం

మాసం : చైత్ర , తిథి : ద్వాదశి రా. 11.13
పుబ్బ రా. 11.55, ఉ.వ. 9.00 ల 10.29.

మంగళవారం
16-04-2019

**మేషం** : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయటపడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. **వృషభం** : పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. **మిథునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలో చనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించి నంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవ కాశాలు లభిస్తాయి. **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగి స్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులతో సంప్రదింపుల ు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరి స్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. **మకరం** :స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి. **కుంభం** :తలచిన పనుల్లో జయం లాంటి శుభ సూచకాలున్నాయి. ఎంత ధనం వెచ్చించినా కోరుకున్న వస్తువు దక్కించుకుంటారు. స్త్రీలకు నూతన పరిచయాలు, చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. ఒక వ్యవహారం అనుకోకుండా మీకు అనుకూలిస్తుంది. **మీనం** :ఆడి టర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి.

# భక్తుల పాలిట పెన్నిధి కర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి

## సంకీర్తన



శ్రీఆంజనేయస్వామి భక్తులపాలిట పెన్నిధి. నిత్యం రామ ధ్యానంలో వుండే ఆయనను స్మరిస్తే అన్ని రకాల భూత, ప్రేత, పిశాచ భయాలను పోగొడతాడు. ధ్యానముద్రలో స్వయంభువుగా వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి అవతరించిన క్షేత్రమే హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్ ఆలయం. వందల ఏళ్ల నుంచి భక్తులను దీవిస్తూ ధ్యానముద్రలో వున్న అంజనాసుతుని దర్శనాన్ని చేసుకుంటే అన్ని రకాలుగా మంచి ఫలితాలు లభిస్తాయి.

ముఖ్యంగా సంతానం లేనివారు స్వామిని దర్శించి నిండుమనస్సుతో ప్రార్థిస్తే సంతానం కలుగుతుందని పెద్దలు చెబుతారు.

రెండో ప్రతాపరుద్రునికి దర్శనం..

క్రీ.శ. 1148లో కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించే రెండో ప్రతాపరుద్రుడు వేటాడుతూ అలసి ఇక్కడ ఒక రాయిపై విశ్రమిస్తాడు. కాసేపటికి అతనికి పులి గాండ్రింపు శబ్దాలు వినిపించడంతో అప్రమత్తుడ్కె విల్లంబులు ధరించి అక్కడకు వెళుతాడు.

అక్కడ ఏమి కనిపించకపోవడంతో తిరిగి రాయి వద్దకు వస్తాడు. మళ్లీ పులి గాండ్రింపు వినరావడంతో తిరిగి గాలిస్తాడు. అప్పుడు కూడా ఎలాంటి జంతువు కనిపించలేదు. అదే సమయంలో రామశబ్దం రావడంతో చేతులు జోడించి ఆ అదృశ్యమూర్తిని ప్రార్థిస్తాడు. ధ్యానం చేస్తే దర్శనమిస్తానని ఆ మూర్తి స్వరం వినిపిస్తుంది. దీంతో రాజు అక్కడ ఏకాగ్రతతో ధ్యానం చేస్తాడు. కొద్దిసేపటికి ఇక లే నాయనా అంటూ స్వరం వినిపించడంతో రాజు కళ్లు తెరిచి ఆ శబ్దం వచ్చిన చోట వెతకగా ధ్యానాంజ నేయస్వామి విగ్రహం లభ్యమైంది.

పరమానందభరితుడ్కెన రాజు ఆ విగ్రహానికి పూజలు చేసి కోటకు తిరిగి వెళ్లిపోతాడు. ఆ రాత్రి కలలో స్వామివారు అతనికి ప్రత్యక్షమై తనకు ఆలయం నిర్మించమని ఆదేశిస్తారు. స్వామి అనుజ్ఞ ప్రకారం ఆలయాన్ని నిర్మించినట్టు చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి. స్వామివారిని అనంతరం కాకతీయ రాజులందరూ ఇష్టదైవంగా పూజించడంతో క్షేత్ర మహిమ అన్ని ప్రాంతాలకు వ్యాపించడంతో భక్తులు వేల సంఖ్యలో స్వామి దర్శనానికి వచ్చేవారు.

స్వామివారే హెచ్చరించారు..

17వ శతాబ్దంలో గోల్కొండ సామ్రాజ్యాన్ని మొగల్ పాలకుడు ఔరంగజేబ్ స్వాధీనం చేసుకున్నాడు. అతని సైన్యంలోని కొందరు ధ్యానాంజనేయస్వామి ఆలయం వద్దకు చేరుకొని ఆలయాన్ని ధ్వంసం చేసేందుకు యత్నించారు. అయితే స్వామి దివ్యశక్తితో వారు విజయం సాధించలేకపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఔరంగజేబ్ స్వయంగా దాడికి దిగాడు. ఈ క్రమంలో ఆలయం వద్దకు చేరుకోగా ఆలయం నుంచి పెద్ద స్వరంతో 'మందిర్ తోడ్‌నా హైతో పహలె తుమ్ కరో మన్‌ఘట్'(ఆలయాన్ని ధ్వంసం చేయాలనుకుంటే మనస్సును గట్టిగా చేసుకో) అని పలికింది. దీంతో ఔరంగజేబ్ తనకు కనపడమని కోరగా తాటిచెట్టు కంటే ఎత్తైన రూపం కనిపించడంతో అతను భీతిల్లి వెనుదిరిగాడు. కరో మన్‌ఘట్ అన్న పేరే కర్మన్‌ఘాట్‌గా మారింది.

నిత్యపూజలు

స్వామివారి ఆలయంలో నిత్యపూజలు జరుగుతుంటాయి. రోజూ వందలాది మంది భక్తులు స్వామి వారి దర్శనం కోసం వస్తుంటారు. ఈ ఆలయ ప్రాంగణంలో పలు ఉపాలయాలను నిర్మించారు.

ప్రశాంతమైన వాతా వరణంలో వుండే ఆలయంలో స్వామివారి మూలవిరాట్ విగ్రహాన్ని దర్శించుకుంటే మనసుకు ప్రశాంతత చేకూరు తుంది. కొత్తగా కొనుగోలు చేసిన మోటార్ వాహనాలకు ఇక్కడ పూజ చేయిం చడం సంప్రదాయం. నిత్యం అనేక వాహనాలకు శకట పూజ జరుగుతుంది.

ఇలా చేరుకోవచ్చు

హైదరాబాద్ నగరంలోని ఇన్నర్ రింగ్‌రోడ్డు సమీపంలో ఆలయం వుంది.

దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్‌ల నుంచి చేరుకోవచ్చు.

మీర్‌పేట్, జిల్లెల్లగూడ, నాదర్‌గుల్, ఆర్.ఎన్.రెడ్డినగర్...తదితర శివారు ప్రాంతాలకు వెళ్లే సిటీ సర్వీసులు కర్మన్‌ఘాట్ మీదుగానే వెళుతాయి.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

**ప్లాట్లు అమ్మకంనకు గలవు**

సబ్బవరం మండలంలో ఆరిపాక మెయిన్‌రోడ్డులో 22 సెంట్లు, 190 చ॥గ॥, 173 చ॥గ॥ ఇల్లు వుడా ప్లాట్లు మరియు పంచాయితీ ప్లాట్లు అమ్మకంనకు కలవు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9866955823; 8247641310

# భీమిలిలో ఘనంగా డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి



భీమునిపట్నం : డా..అంబేద్కర్ కోలనీలో డా.బిఆర్ అంబేద్కర్ 128వ జయంతి ఉత్సవాలు దళిత సంఘాలు ఆద్వర్యంలో ఉత్తరాంధ్ర దళిత నాయకులు బాగంగోపాలరావు నాయకత్వం లో ఘనంగా నిర్వహించారు దళిత నాయకులు బాగం.గోపాలరావు, జివి.రమణ,బాగం లక్ష్మి మద్దిలతీన్ మూర్తి, ప్రేమ్ మూర్తి , పోతల అప్పలరాజు, దండి.అప్పలరాజు,ఊడికల.నర్సంగరావు తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం బాగంగోపాలరావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 72సంవత్సరాలు అయినప్పటికీ ఇంకా కులవివక్షత కొనసాగుతున్నాదని అంటరానితనం నిర్మూలన తోనే అంబేద్కర్ కలలు కన్న సామాజిక న్యాయం సిద్ధిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమం లో దళిత విద్యార్థులు భారీగా పాల్గొన్నారు. అలాగే భీమిలి వైసిపి కార్యాలయం లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయుకులు ముత్తంశెట్టి. మహేష్, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఇందులో జీరు వెంకట రెడ్డి,వాసుపల్లి .కొండబాబు,గుండా సుమధునాయుడు,చెల్లూరి గౌరినాయుడు,అల్లిపిల్లి. నరసింగరావు,తదితరులు పాల్గొన్నారు. అలాగే భీమిలి తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ అధ్యక్ష కార్యదర్శి లు గంటా నూకరాజు - గొలగాని నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాతల ఆద్వర్యంలో డా.బి.ఆర్. అంబెడ్కర్ 129వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భీమిలి డైట్ కాలేజీ, రెల్లివీధి మరియు దళిత నాయకులు భాగం గోపాల్ ఇంటిదగ్గర ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ నిలువెత్తు విగ్రహాలకు భీమిలి పట్టణ అద్యక్షులు గంటా నూకరాజు, సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు ,జనరల్ సెక్రటరీ గొలగాని నరేంద్రకుమార్ సంయుక్తంగా పూల దండలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మన భారత రాజ్యాంగం ఏ విధంగా ఉండాలి, ఎలాంటి పరిపాలనా దక్షత కలిగిన నియమాలు ఉండాలని ప్రపంచంలో ఉండే పలుదేశాలు పర్యటించి ఆ దేశాల్లో ఉండే అత్యున్నతమైన అంశాలను క్రోడీకరించి రాజ్యాంగాన్ని తయారు చేసారని. ఆ మహానుభావుడు రాసిన రాజ్యాంగమే ఈరోజు ప్రపంచంలో ఉండే దేశాల్లో భారత దేశానికి గౌరవం తీసుకొచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గాడు సన్యాసినాయుడు, కాసరపు నాగరాజు, చురకల రమణ, కనకల అప్పలనాయుడు, మారోజు సంజీవకుమార్, గిడుతూరి శ్రీనివాసరావు, గూడుపు రాజు, మురళి, కొక్కిరి అప్పన్న, అప్పికొండ నూకరాజు, కాసరపు ఎల్లాజి, మట్టా దాసు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి నాలుగు పశువుల మృతి



అనంతగిరి : మండలంలోని వేంగడ గ్రామ పంచాయతీ పరిధి లోని మెట్టపాడు గ్రామంలో పిడుగు పడి 4 పశువుల మృతి చెందాయి. బడ్నయన్న గాసన్న సప్పి అప్పన్న, బడ్నయన్న సుందర రావులకు చెందిన పశువులు మృతి చెందాయి. ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని గిరిజన సంఘం నాయకులు మృతిలు మొసియా కోరారు.



**సచివాలయంలో శాసనమండలిలో మండలి ఛైర్మన్ ఎండి ఫారుక్ సమక్షంలో సోమవారం ఎమ్మెల్సీగా ఎన్నికైన దువ్వావారపు రామారావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖమాత్యులు గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ టిడి జనార్ధన్, ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి విశాఖ అర్బన్ టీడీపీ కార్యదర్శి నరవ పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.**

## ఆకట్టుకున్న సంక్ప సాంఘీక నాటకం

**ఇకపై ప్రతీ నెలా రెండవ శనివారం విశాఖలో నాటకాలు**



విశాఖపట్నం : విశాఖలో నాటర రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రతి నెల రెండవ శనివారం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పీపుల్ ఫర్ యూత్ వెల్ఫేర్ కల్చరల్ అసోసియేషన్‌ను స్థాపించినట్లు సంస్థ కార్యదర్శికు, ఆంధ్రా నాటక సమాజ సభ్యురాలు హేమ వెంకటేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో రావి నాగేశ్వరరావు రచనలో అన్ని స్త్రీ పాత్రతో రూపొందించిన 'సంక్పం' సాంఘీక నాటికను కడురమ్యంగా ప్రదర్శించారు. రంగసాయి నాటక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బాదంగీర్ సాయి మాట్లాడుతూ నాటర రంగానికి దోహదపడే విధంగా మరిన్ని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని ప్రోత్సహిస్తూ మాట్లాడారు. హేమ వెంకటేశ్వరి మాట్లాడుతూ నా వంతు సాయంగా నాటకాన్ని ముందుకు తీసుకురావాలని కృషి చేస్తున్నాను. ప్రతి నెల 2వశనివారం నాటకాలు జరుగుతాయని ఆమె అన్నారు.

**Reply notice**

**Late Bora Appalanarasayy Reddy S/o. Varahalu Reddy his spouse and children Visakhapatnam. Published notice to General public is Andhra Jyothi Daily News Paper Dt. 4-4-2019 for that notice Reply notice by my client Bora Suri Reddy S/o. Varahalu Reddy, Marripalem, Visakhapatnam.**

**My client filed a suit in IInd Add.Junior Civil Judge at Visakhapatnam. in O.S.No.88/2014 against your clients & 12 others, for the above suit schedule property, and my client obtained decree against your clients on 31-7-2017. As per the Decree Honourable Court grant injunction and not to interfering with the peaceful possession and enjoyment of the suit schedule property, including the feeline construction with their developer without due process of law.**

**My client's mother late Bora Appalanarasamma bequeath Reg.will dt.24-7-1996 in favour of my client above the suit schedule property. My client is absolute owner of the schedule property and he enjoying the property without any interuption what so ever. That your client's have no right what so ever on the above schedule Property.**

**Md.SOHEB**
M.com.,M.A,D.M.M.B.L
**Advocate**
**D.No.30-46-59/1, Main Road,**
**Reddy Kancharapalem.**
**Visakhapatnam - 530 008**
**Cell : 9440190706**

# ఉచిత కంటి వైద్యసేవలు



భీమునిపట్నం : స్టేట్ గవర్నమెంట్ పెన్ష నర్స్ అసోసియేషన్ మరియు శంకర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఎదురుగా ఉన్న స్టేట్ గవర్నమెంట్ పెన్ష నర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో నిర్వహించిన ఈ శిబిరం కు సుమారు 96 మంది కంటి పరీ క్షలు నిర్వ హించుకున్నారు. శంకర్ ఫౌండే షన్ కంటి వైద్యురాలు డాక్టర్ కరీమ్ ఉన్నిషా బేగం సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో పెన్ష నర్స్ అసోసియేషన్ అద్యక్షులు జి.అప్పల నర్సయ్య ,కార్యదర్శి ఎం. ఆనంద రావు, ట్రెజరర్ తట్టికోట భీమారావు, మరియు సభ్యులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై ఆందోళన చెందవద్దు - వాటి నిర్మూలనకు సహకరించండి

**ప్రజలకు ఎస్ఐ పిలుపు**



దేవరాపల్లి : మండలంలో ఎక్కడ బెల్ట్ షాపులున్న ఎవరూ ఆందోళన చెందనవసరం లేదని వాటి నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్ఐ పి.నరసింహమూర్తి పిలుపునిచ్చారు. స్థానిక విలేకరులతో సోమవారం ఆయన మాట్లాడారు .గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహణపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు .ఎం .అలమండ గ్రామంలో బెల్ట్ షాపులు అరికట్టాలి మహిళలు అందోళన చేయడం విడ్డురంగా ఉందన్నారు .గడిచిన 6 నెలలో 10 మందిపై కేసులు నమోదు చేసి 68 వేల 790 విలువ రూ. చేసే 677 మద్యం బొటల్స్ స్వాధీనం చేసుకున్నామన్నారు .అప్పుడు మద్యం విచ్చలవిడిగా ఉన్న సమయంలో సహకరించాల్సింది పోయి ,పోలీసులపై తప్పుడు ప్రకటనలు చేసి రోడ్డు ఎక్కడం సరికాదన్నారు. గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహణపై ఏ ఒక్క పిర్యాదు అందలేదన్నారు .అదే గ్రామంలో ఈ నెల 9 న పొలంలో 260 మద్యం సీసాలు స్వాదీనం చేసుకుని భూమి యజమాని గొర్ల గోవిందపై కేసు నమోదు చూశామన్నారు .బెల్ట్ షాపుల నిర్వహణపై తనకు ఫిర్యాదు చేస్తే తక్షణమే చర్యలు తీసుకొంటామన్నారు.

## ఈ ఎన్నికలు చరిత్రలో నిలిచిపోతాయి : కొణతాల సీతారాం



అనకాపల్లి : నియోజకవర్గంలో ఇటీవల జరిగిన ఎన్నికలు చరిత్రలో నిలిచిపోతాయని స్వతంత్ర అభ్యర్థి కొణతాల సీతారాం అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఫలితాలు ఎవరికి అనుకూలంగా ఉన్నా, ఎవరికి ప్రతికూలంగా ఉన్నా ఓటు హక్కును విని యోగించుకునే విషయంలో మాత్రం ప్రజలు పూర్తి స్థాయిలో విజయం దక్కించుకున్నారని చెప్పారు. ఎన్నికల కమిషన్ నిర్లక్ష్యం కారణంగా ఈవీఎంలను వినియోగించే విషయంలో ఎన్నో ఇబ్బందులు ఎదురైనా ఓటర్లు ఎంతో ఓపికగా వ్యవహరించడం అభినంద నీయమన్నారు. అర్ధరాత్రి 12 గంటల వరకు వేచి ఉండి కూడా ఓటింగ్ చేశారంటే త్వరలో రానున్న ప్రజా తీర్పు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉంటుందన్నారు. అలాగే కొన్ని స్థానిక సర్వేలు ఆధారంగా స్థానికుడే నాయకుడు కావాలనే సిద్ధాంతానికి ప్రజలు జై అనకాపల్లి సేనకు బలమైన మద్దతు ఇచ్చే అవకాశం ఉందన్నారు.

అదే జరిగి తాము గనుక గెలిస్తే అనకాపల్లి నియోజకవర్గాన్ని అభివ ృద్ధి పథంలో పరుగులు తీయిస్తానని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా అధికారుల నిర్లక్ష్య వైఖరి పట్ల ఎన్నికల కమిషన్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని సీతారాం డిమాండ్ చేశారు.

### బ్యాంక్ ఆఫ్ బరోడాలో
## నేషనల్ ఫైర్ సర్వీస్ వీక్ నిర్వహణ



విశాఖపట్నం : బ్యాంక్ ఆఫ్ బరోడాలో నేషనల్ ఫైర్ సర్వీస్ వీక్ కు నిర్వహించారు. ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు బ్యాంకులో నేషనల్ ఫైర్ సర్వీస్ వీకను నిర్వహిస్తున్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా విశాఖ ప్రాంతీయ రీజియన్ కార్యాలయంలో సోమ వారం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతీ సంవత్సరం ఏప్రియల్ 14న ఫైర్ సీప్రీడేగా పరిగణించడం జరుగుతంఎఓది. 1944లో ముంబాయిలోని డాక్యార్డ్ లో జరిగిన పేలుడు, అగ్ని ప్రమాదంలో అసువులు బాసి అమరులైన అగ్నిమాపక సిబ్బందికి నివాళి అర్పిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బ్యాంక్ ఆఫ్ బరోడా రీజియల్ హెడ్ శ్రీ శైలేంద్ర కుమార్ సింఫ్ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. బ్యాంకు సిబ్బందికి అగ్ని ప్రమాదాల నియంత్రణ, వివారణ పై అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశమన్నారు. విద్యార్థి దశలో తన అనుభవాలను ఈ సందర్భంగా ఉద్యోగులతో పంచుకున్నారు. ఫైర్ సేప్టీ ఆవశ్యకతను తెలుసుకుని నడచుకోవాలని ఉద్యోగులను సూచించారు. అగ్నిప్రమాదాలు సంభవించకుండా, ఆస్థి, ప్రాణ నష్టాన్ని నివారించే దిశగా ప్రతీ ఒక్కరూ కృషిచేయాలన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా రీజినల్ కార్యాలయంలో సెక్యూరిటీ విభాగం ఏర్పాటు చేసింది. కార్యక్రమంలో రీజియన్ సెక్యూరిటీ ఇంచార్జి శ్రీ అశోక్ కుమార్ జినా, రీజినల్ కార్యాలయం అధికారి జి.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఖాదర్ బాబా వారి 60వ గంధోత్సవం ప్రారంభం

**అతిరథులు...మహారథులతో చాదర్ సమర్పణ**



విజయనగరం: బాబామెట్టలో వేంచేసియున్న హజరత్ ఖాదర్ బాబా(ర.అ) వారి 60వ గంధ మహొూత్సవం సోమవారం బాబా దర్బార్‌లో ఘనంగా ప్రారంభమైంది. వేలాదిమంది భక్తులు వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. బాబావారి ప్రియశిష్యులు సూఫీ మహాత్మ అతావుల్లా షరీఫ్‌షా ఖాదరీ బాబా (చీమలపాడు బాబా)వారి నేతృత్వంలో ప్రారంభమైన ఈ ఉత్సవంలో ముందు ఖురాన్ షరీఫ్ పఠనం అమింది. తదుపరి జెండా, చాదర్ సమర్పణ జరిగింది. గజపతుల ఆడపడుచు అదితిగజపతి రాకతో బాబామెట్టలో సందడప్రారంభమైంది. అదితి గజపతి ముందుగా సూఫీ మహాత్మ అతావుల్లా షరీఫ్‌షా ఖాదరీ బాబా దర్శించుకుని ఖాదర్ బాబావారి దర్బార్‌లో ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపుగా మెట్టపైన ఉన్న బాబావారి దర్గాకు బయలు దేరారు. అక్కడ చాదర్ సమర్పించారు. వీరితోపాటు ఎం.డి.ఖ్వాజా మొహియుద్దీన్, డాక్టర్ ఎం.డి.ఖలీలుల్లా షరీఫ్ , మున్సిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, వైస్‌ఛైర్మన్ కనకల మురళీమోహన్, దేశం పార్టీ నాయకులు ఐ.వి.పి.రాజు, ఎస్.ఎన్.ఎం.రాజు, తదితరులు పాల్గొన్నారు. కాగా పవిత్రాత్మక, చారిత్రాత్మక గంధమహొూత్సవానికి వేలాది తరలివచ్చిన భక్తసందోహానికి అన్నసమారాధన జరిగింది. కాగా మమూడు రోజులు జరిగే ఈ కార్యక్రమాలకు మూడు రోజులూ రెండు పూటలా మహా అన్నసమారాధన జరుగుతుందని నిర్వాహకులు ఖలీలుల్లా షరీఫ్ తెలిపారు.

## భక్తి పారవశ్యాలతో పులకింపచేసిన లేజర్ షో



విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామ నారాయణంలో 60 అడుగుల ఎత్తు గల అభయాంజనేయ స్వామి సన్నిధిలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన హనుమాన్ చాలీసా లేజర్ షో అందరినీ భక్తి పారవశ్యాలతో పుల కింపచేసింది. ముందుగా శ్రీపీఠం పీఠాధిపతి స్వామి పరిపూర్ణానంద ఆశీస్సులతో లేజర్‌షోను ప్రారం భించారు. రామాయణ ప్రాశస్త్యం, హనుమాన్ చాలీసాలోని అంశాలు, రామనారాయణంకు సంబంధించిన ఆసక్తికర విషయాలతో చక్కటి వ్యాఖ్యానం కూడా గావించారు. ముందుగా స్వామి పరిపూర్ణానంద, సిబిఐ మాజీ జాయింట్ డైరక్టర్ లక్ష్మీనారాయణ జ్యోతి ప్రజ్వలనం గావించారు. ఈ కార్యక్రమంలో ఈ ఎన్ సి ఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నారాయణం నాగ రత్నమ్మ, వెంకట బంగారు చలమయ్య, మృదుల, నాగేశ్వరరావు, డాక్టర్ పద్మావతి, సీతా రామయ్య, రమ్య, మురళి, హిమబిందు, శ్రీనివాసరావు, నీరజవల్లి దంపతులు, పి.సీతాపతి రావు, రమాదేవి, వి.సత్యనారాయణ, నాగమణి,ఎ.చంద్రకళ, సీఈఓ టి ఎల్ ఎన్ మూర్తి, పరిపాలనాధికారి ఉమామహేశ్వరావు, శ్రీనివాసరాజు, ఎం వి రమణ, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీతారాములకు చింతాకు పతకం, నామాలు

పాల్వంచ : పాల్వంచ పట్టణ పరిధిలోని మార్కెట్ ఏరియాలో ఉన్న రామాలయ భజన మందిరంలో సీతారాముల వారికి పలువురు భక్తులు బంగారు వస్తువులు బహూకరించారు. శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా శ్రీరామ చంద్రమూర్తికి చింతాకు పతక హారం, బంగారు నామాలను భక్తులు బహూ కరించారు. హైదరాబాద్‌కు చెందిన అల్లిక మోహన్‌సాయికృష్ణ, శిరీష దంపతులు రూ.1.50 లక్షలతో హారాన్ని ఈవో, ఛైర్మన్ రజినీ కుమారి, కొత్త వెంకటేశ్వరరావుకు అందజేశారు. రూ.1.30 లక్షల విలువ గల బంగారు నామాలు స్వామివారికి బహూకరించారు.

## తండ్రికి అంత్యక్రియలు చేసిన కూతుళ్ళు



అన్నవరం..... తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక ఎస్సీ పేటలో నివాసము ఉంటున్న 55 సంవత్సరముల గుద్దటి. అబ్బులు గుండెపోటుతో మరణించడముతో అంత్యక్రియలు చేయడానికి కుమారులు ఎవ్వరు లేకపోవడంతో కుతుర్లే (గుద్దటి.అనంత, పార్వతి, వీరమణి,కృపారాణి) కుమారులుగా ఉండి తమ తండ్రికి అంత్యక్రియలు చేసారు.

## ఘనంగా పండిత సదస్యం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో రత్నగిరి క్షేత్ర పాలకులైన శ్రీ సీతారాముల వారి శ్రీరామ నవమి కళ్యాణోత్సవాలలో భాగంగా క్షేత్ర పాలకులు శ్రీరాములవారి ఆలయంలో మూడవరోజు సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు సరస్వతీ పూజ,వేద పండిత ఆశీర్వచనం,పండిత సదస్యం తదితర కార్యక్రమములు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమములో దేవస్థానం తరపున వేద పండితులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పురోహితులు నాగాభట్ల.కామేశ్వర శర్మ, ముత్య.సత్యనారాయణ శర్మ, చామర్తి.కన్నబాబు, అర్చకులు,వేద పండితులు మరియు ఆలయ సహాయ కమీషనర్ ఈరంకి. జగన్నాధరావు,ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కొత్త.కొండబాబు మరియు అధిక సంఖ్యలో భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ చేస్తున్న పారిశ్రామిక విలేకరులు



ములగాడ:పారిశ్రామిక ప్రాంత జర్నలిస్టుల ఆధ్వర్యంలో వంశీ మెడికల్ షాప్ అధినేత కుమార్ సౌజన్యం తో శ్రీరామ నవమి వచ్చిన ప్రతి సంవత్సరం భక్తులకు పానకం మరియు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ లంక భాస్కరరావు పాల్గొని ప్రారంభించారు ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు భక్తులకు మజ్జిగ పానకం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నారు భావితరాలకు ఇటువంటి కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు వంశీ మెడికల్స్ అధినేత కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీరామనవమి మజ్జిగ పానకం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలకు విద్యార్థులకు అందిస్తున్నామని ఇప్పటికి ఆరు సంవత్సరాలు నుంచి ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని ఇదే స్ఫూర్తితో యువత ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెదిరెడ్ల నానాజీ మరియు జర్నలిస్టులు గుప్తా , వాసుదేవరావు , పరశు రామ్,నుకరాజు ,గణేష్ , గోపి, సుదర్శన్ తరులు పాల్గొన్నారు

## అన్యోన్యదాంపత్యానికి ప్రతీకలు సీతారాములు - స్వామి పరిపూర్ణానంద సరస్వతి



విజయనగరం: అన్యోన్యదాంపత్యానికి ప్రతీకలు సీతారాములు అని స్వామి పరిపూర్ణానంద సరస్వతి అన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో ప్రవచనం గావించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయుల జీవితంలో రామాయణం అవిభాజ్యమైన అంతర్భాగమని, హైందవ జీవన విధానానికి సీతారాముల దాంపత్యమే ఆదర్శమని భక్తుల గుండెల్లో కొలువై, సుందర సుమధుర చైతన్య రూపమై కోట్లాది భక్తుల పూజలు అందుకుంటున్న రాముడు లోకారాధకుడు, పితృవాక్య పరి పాలకుడు, సకల గుణాభిరాముడు అని అభివర్ణించారు. ధర్మ మూర్తి, వేదమూర్తి అయిన శ్రీరాముడు ఆశ్రిత వత్స లుడు, పరిపాలనాదక్షుడని, ధర్మమనేది సుస్థిరమని, శాశ్వతమని అందుకే శ్రీరాముడు ధర్మానికే ప్రాధాన్యమిచ్చాడని, ధర్మహితం, ప్రజాహితం, జీవహితమే పరమార్థంగా పాలించి ప్రజాభిరాము డయ్యాడని అన్నారు. ఆత్మీయ అనురాగాలకు ప్రతిబింబాలు రామాయణంలో ఘట్టాలని సకల గుణనిధి, ధర్మానికి నిలువెత్తు రూపం కలిగి తల్లిదండ్రులంటే గౌరవం, ప్రజలంటే అభిమానం కలిగి జానకీ నాధుడు జగమంతటికీ నాయకుడై పరిపూర్ణ ఆదర్శమూర్తిగా కీర్తించబడ్డారని అన్నారు.

## ఉష్ణోగ్రతల్లో 7 డిగ్రీల మేర పెరుగుదల

హైదరాబాద్ : రాష్ట్రంలో ఎండ లు ఠారెత్తిస్తున్నాయి. ఎండ వేడిమి నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. ఉదయం 9 నుంచే ఎండ తీవ్రత పెరుగుతున్నది. మధ్యాహ్న సమయంలో బయటికి వచ్చేందుకు జనం జంకుతున్నారు. దీంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నా యి. కాగా వడదెబ్బ కారణంగా ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. కొన్ని జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 7 డిగ్రీలు అధికంగా నమోదైనట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపిం ది. సౌత్ ఇంటీరియర్ కర్ణాటక నుంచి కోమోరిన్ ప్రాంతం వరకు ఇంటీరియర్ తమిళనాడు మీదు గా 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతున్నది. ఈ ప్రభావంతో ఆదివారం సాయంత్రం ఆసిఫాబాద్ జిల్లాలో వర్షానికితోడు పిడుగు పడటంతో ఓ యువకుడు మరణించా డు. సోమవారం రాష్ట్రంలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ కేంద్రం అధికారి రాజారావు తెలిపారు. ఆదివారం అత్యధికంగా పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లో 44.4 డిగ్రీల చొప్పున, వరంగల్ రూరల్, మహబూబాబాద్‌లో 43.5 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

వడదెబ్బతో ఇద్దరి మృతి

నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం ధర్యపూర్ తండాకు చెందిన వృద్ధురాలు గుగులోత్ సోనిబాయి(75) ఆదివారం వడదెబ్బతో మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురి గోదావరి వీఐపీ పుష్కరఘాట్ వద్ద మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన ముతికెల్ల నవీన్‌కుమార్(12) అనే బాలుడు వడదెబ్బతో మృతి చెందాడు.

ఉపరితల ద్రోణి ప్రభావంతో రాగల 24 గంటల్లో గ్రేటర్ హైదరాబాద్‌లోని పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడి న వర్షం కురిసే అవకాశమున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ప్రస్తుతం బలహీనంగా ఉన్న ద్రోణి 24గంటల్లో బలపడే అవకాశమున్నట్టు అధికారులు పేర్కొన్నారు. అయితే పగటి ఉష్ణోగ్రతలు మాత్రం అధికంగానే నమోదవుతాయన్నారు. హైదరాబాద్ నగరంలో ఆదివారం 39.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.

పిడుగుపాటుకు ఒకరి మృతి

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్, వాంకిడి మండలాల్లో ఆదివారం సాయం త్రం అకాల వర్షం కురిసింది. జైనూర్ మం డలం కర్నుంగూడా గ్రామంలో యాదవ్‌రావ్ (20) క్రికెట్ ఆడుతుండగా ఆకస్మికంగా వర్షం కురువడంతోపాటు ఒక్కసారిగా పిడుగు పడింది. దీంతో యాదవ్‌రావ్ అక్కడికక్కడే మృతి చెందగా, గణేశ్ అనే మరో యువకుడికి గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ఉట్నూర్ దవాఖానకు తరలించారు.

## యోగి, మాయావతిపై ఈసీ కొరడా



దిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసిన నేపథ్యంలో ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, బీఎస్పీ అధినేత్రి, మాజీ సీఎం మాయావతిపై ఈసీ కొరడా ఝుళిపించింది. ఎన్నికల వేళ ఇరువురు నేతల ప్రచారంపై పలు ఆంక్షలు విధించింది. వివరాల్లోకి వెళ్తే.. ఈ నెల 7న యోగి ఆదిత్యనాథ్, మాయావతి చేసిన మతపరమైన వ్యాఖ్యలపై ఈసీకి పలు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టులో అ అంశాన్ని పలువురు న్యాయవాదులు ప్రస్తావించారు. ఫిర్యాదులు అందినా ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలూ తీసుకోలేదని న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ఈ నెల 7న ఇద్దరు నేతలూ మతపరమైన వ్యాఖ్యలు చేసినప్పటికీ ఈసీ కనీసం ప్రస్తావించడంగానీ, దానిపై చర్యలు తీసుకుంటున్నట్టు ప్రకటన గానీ చేయలేదని.. దీనిపై న్యాయస్థానం జోక్యంచేసుకొని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో సుప్రీంకోర్టు ఎన్నికల సంఘం తీరును తీవ్రంగా తప్పుపట్టింది. మతపరమైన, సైనికపరమైన, దేశభద్రతకు సంబంధించిన అంశాలపై రాజకీయ నేతలు తమ ఎన్నికల ప్రసంగాల్లో విచ్చలవిడిగా మాట్లాడుతున్న సందర్భాల్లో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించింది. అసలు ఎన్నికల సంఘం పనిచేస్తోందా? ఇలాంటి ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించింది. రాజకీయ నాయకులు ఇలాంటి వ్యాఖ్యలతో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తుంటే ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేసిన ఒకట్రెండు గంటల్లోనే ఈసీ చర్యలు చేపట్టింది. మతపరమైన వ్యాఖ్యలు చేసిన యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ మంగళవారం ఉదయం 6గంటల నుంచి 72 గంటల పాటు ప్రచారంలో పాల్గొనరాదని ఆదేశించింది.

అలాగే ఆయన చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందిస్తూ వ్యాఖ్యలుచేసిన మాయావతిపై 48గంటల పాటు ఎన్నికల ప్రచారం చేయవద్దని ఆంక్షలు విధించింది.

## అంగరంగ వైభవంగా రాములోరి కల్యాణ వేడుకలు



సింహాచలం :శ్రీ రామనవమి వేడుకలు సింహాచలంలోని ప్రధాన రామలయాల్లో అశేష భక్తజన సందోహం మధ్య అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. సింహగిరి కొండపైన గంగధార వద్ద గల శ్రీ రామలయంలో మరియు కాశీవిశ్వేశ్వరాలయంలో గల రామలయంలో కొండదిగువున తోట వీధి రామాలయం, విజినిగిరిపాలెం రామలయంలో శ్రీ రామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు .

శ్రీ రామనవమి పురస్కరించుకొని వేకువజామునుండే భక్తులు ఆలయాలకి చేరుకొని స్వామివారికి ఫలపుష్పాలు సమర్పించి శ్రీ రామనామ జపంతో తన్మయత్వం చెందారు. అనంతరం రామయ్య సీతమ్మ వార్ల కళ్యాణం కనులారా వీక్షించి, స్వామివారి తలంబ్రాలను శిరసుపై ధరించి స్వామివారి పానకం, వడపప్పు ప్రసాదాన్ని భక్తితా స్వీకరించి ఆలయాల్లో ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు ఈ సందర్బంగా అలయాల్లో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు .

కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ పదవి ఏర్పాటుకు

## మంత్రివర్గం ఆమోదముద్ర

### కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ పదవి ఏర్పాటుకు 21 లక్షలు వ్యయం

న్యూఢిల్లీః కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో ఒక డిప్యూటీ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ పదవిని ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపిన మంత్రివర్గం

కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా కార్యాలయం లో ఒక డిప్యూటీ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కోఆర్డినేశన్, కమ్యూనికేశన్ అండ్ ఇన్ఫర్మేశన్ సిస్టమ్) పదవిని పే లెవెల్- 17 తో (ఒక ఎస్‌టిఎస్ స్థాయి పదవిని రద్దు చేయడం ద్వారా) ఏర్పాటు చేసేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది.

రాష్ట్ర ఆడిట్ లు, టెలికమ్యూనికేశన్ యొక్క ఆడిట్ ల సమన్వయాన్ని డిప్యూటీ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ పర్యవేక్షించడం తో పాటు, ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్‌లోని వివిధ సమాచార వ్యవస్థ (ఐఎస్)ల కార్యక్రమాలను కూడా సమన్వయపరచవలసి ఉంటుంది.

ఈ పదవిని ఏర్పాటు చేయడానికి సుమారు 21 లక్షల రూపాయలు వ్యయమవుతుంది.

## కన్నులపండువగా శ్రీవారి ప్రధమ బ్రహ్మోత్సవాలు



డాబాగార్డెన్స్: వెంకటేశ్వర స్వామి ఆలయం, బాలాజీ టెంపుల్ ట్రస్ట్, రాజాంలో త్రిదండీ చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో, ఆలయ అర్చకులు రామానుజాచార్యులు, ఫణీంద్ర ఆచార్యులు, జిఎమ్మార్ సంస్థల అధినేత గ్రంధి మల్లికార్జునరావుల ఆధ్వర్యంలో సోమవారం వెంకటేశ్వర స్వామి ప్రధమ బ్రహ్మోత్సవాలను శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తిరుకళ్యాణ మహోత్సవం, స్వామివారి ప్రవచనం, చతుర్ స్థాన అర్చన, తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల18 వరకు ఈ పూజా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## బోరు వేసి వదిలేశారు మంచినీటి వసతి కల్పించండి



అనంతగిరి : మండలంలోని టోకూరు పంచాయతీ భగ్మారవలస గ్రామంలో మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ సీపీఎం నాయకులు ఆధ్వర్యంలో సోమవారం సీపీఎం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవన్న మాట్లాడుతూ భగ్మరవలస గ్రామంలో మంచినీటి సౌకర్యం కల్పించాలని, గత జన్మభూమి-మాఊరులో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన చెయ్యగా 8 లక్షలు మంజూరు చేశారు. భోరు వేసి వదిలేశారు. మంచినీటి సౌకర్యం లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వెంటనే స్పందించి సమస్య నివారించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గ్రామస్తులతో కలిసి మండల కేంద్రంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## వచ్చే నెలలో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల

అమరావతి: వచ్చే నెలలో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఏపీపీఎస్సీ ఛైర్మన్ ఉదయభాస్కర్ వెల్లడించారు. అంతేకాకుండా రెండు నెలల్లోపు 9 నోటిఫికేషన్లు విడుదల చేస్తామని తెలిపారు. గతేడాది నవంబర్ నుంచి 33 నోటిఫికేషన్లు ఇచ్చామని చెప్పారు. పంచాయతీ సెక్రటరీ పరీక్షలు వాయిదా పడవని, ఈ నెల 21న పంచాయతీ సెక్రటరీ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఓఎంఆర్ తరహాలోనే స్క్రీనింగ్ టెస్ట్ ఉంటుందని, 5 లక్షల మంది పంచాయతీ సెక్రటరీ పరీక్షలు రాయనున్నారని ఉదయభాస్కర్ తెలిపారు.

## సోలార్ సెల్స్ పై గీతం వర్సిటీ భారీపరిశోధనా ప్రాజెక్టు



సాగర్‌నగర్ : ప్రత్యామ్నాయ ఇందన వనరుగా పేర్కొనే సౌరశక్తిని సమర్థంగా ఉపయోగించుకోవడానికి వీలుగా సోలార్‌సెల్స్‌పై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) సైన్స్ ఇంజనీరింగ్ రిసెర్చి బోర్డు సహకారంతో భారీ పరిశోధనా ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు.

సౌర్యశక్తిని గ్రహించి శక్తి వనరుగా నిల్వ చేయిడానికి సోలార్‌సెల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని అయితే నిల్వ సామర్థం పెరిగినప్పుడే సౌరశక్తిని వివిధ సమయాలలో ఉపయోగించుకోవడం సాద్యపడుతుందని ఈ పరిశోధనా ప్రాజెక్టుకు ప్రిన్సిపల్ ఇన్‌వెస్టి గేటర్‌గా వ్యవహరిస్తున్న డాక్టర్ ఆర్.కిషోర్ తెలిపారు. ప్రస్తుతం వినియోగంలో ఉన్న సోలార్‌సెల్స్ నిల్వ సామర్ధ్యాన్ని పెంచేదిశగా తమ పరిశోధనా ప్రాజెక్టు పనిచేస్తుందని వెల్లడించారు.

కాగా పరిశోధనా ప్రాజెక్టుకు సంబంధించిన మంజూరు పత్రాలను గీతం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ సోమవారం డాక్టర్ కిషోర్‌కు అందజేశారు.

సౌరశక్తికి డిమాండ్ పెరుగుతున్న నేపద్యంలో ఈ తరహ పరిశోధనలు సమాజానికి ఉపయోగపడగలవన్నారు.

కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్‌చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాలపై దాడి

యలమంచిలి రూరల్ః సోమలింగపాలెంలో కోడిపందాలు నిర్వహిస్తున్న వారిపై దాడి చేసి అరెస్టు చేశామని రూరల్ ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపారు.

చట్టవ్యతిరేకంగా ఈ పందాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈదాడుల్లో రూ.9100 నగదు, ఐదు కోడిపందాలు పట్టుబడ్డాయని అన్నారు. పందేలు నిర్వహిస్తున్న ఎనిమిది మందిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి అరెస్టు చేసి కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

## అంబేద్కర్‌కు నోబెల్ శాంతి అవార్డు ఇవ్వాలి : చేతన

కాకినాడ: అంబేద్కర్ జయంతిని విశ్వ విజ్ఞాన దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి జరుపుకుంటున్నామని ఆయనకు నోబెల్ శాంతి బహుమతిని ఇవ్వాలని ఫోరమ్ ఫర్ ఆర్.టి.ఐ జాతీయ అధ్యక్షుడు చేతన కోరారు.కాకినాడలోని సాంబమూర్తి నగర్ 5వ వీధిలో బుద్ధ విహార్ పార్కులో ఫోరమ్ ఫర్ ఆర్.టి.ఐ, ఇండియా ప్రజాబంధు పార్టీ, బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఏపీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ 128వ జయంత్యోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఏపీనగర అధ్యక్షుడు దొర్ల నరసింహమూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న చేతన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దేశం ముక్కలు, చెక్కలు కాకుండా శాంతిని నెలకొల్పుతూ కొనసాగుతుందంటే అంబేద్కర్ దార్శనికత్వం తేటతెల్లమవుతుందని అందుకే ఆయనకు నోబుల్ శాంతి అవార్డునిచ్చి ప్రపంచం గర్వించేలా నామినేషన్ ను భారత ప్రభుత్వం పంపాలని చేతన విజ్ఞప్తి చేసారు. అనేక ఏండ్లుగా తాము భారత కరెన్సీ నోట్లపై బాబాసాహెబ్ చిత్రాన్ని ముద్రించాలని కోరుతున్నామని దాని విషయంలో కూడా భారత ప్రభుత్వం స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. అంబేద్కర్‌కు ఘనమైన నివాళి ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే జరుగుతుందని అంతవరకు ఎవరు ఎన్ని చెప్పినా అది ఆయనకు నివాళులు అర్పించినట్లు కాదని ఆయన పేర్కొన్నారు.

# ఇన్ఫీ.. అదరహో

## -క్యూ4లో 10 శాతం పెరిగిన లాభం..
## -రూ.21 వేల కోట్లు దాటిన ఆదాయం

బెంగళూరు: దేశంలో రెండో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ ఇన్ఫోసిస్ ఆర్థిక ఫలితాలు అదరహో అనిపించాయి. మార్చి 31తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ కన్సాలిడేటెడ్ నికర లాభం ఏడాది ప్రాతిపదికన 10.5 శాతం ఎగబాకి రూ.4,078 కోట్లకు చేరుకున్నట్లు ప్రకటించింది. జనవరి-మార్చి మధ్యకాలానికి కంపెనీ రూ.21,539 కోట్ల ఆదాయాన్ని గడించింది. 2017-18 ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో నమోదైన రూ.18,083 కోట్లతో పోలిస్తే 19.1 శాతం వృద్ధి కనబరిచింది. తన పోటీ సంస్థయైన టీసీఎస్ కూడా శుక్రవారం ఫలితాలను ప్రకటించింది. ఒకేరోజు ఇరు కంపెనీలు ఫలితాలను విడుదల చేయడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఇన్ఫోసిస్ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ సలీల్ పరేఖ్ మాట్లాడుతూ..మార్కెట్ పరిస్థితులు నిరుత్సాహంగా ఉన్నప్పటికీ గడిచిన సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించామని, గతేడాది 6-8 శాతం వృద్ధిని నమోదు చేసుకున్న సంస్థ..ఈసారికిగాను దీనిని 7.5 శాతం నుంచి 9 శాతానికి పరిమితం చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం కంపెనీ అన్ని విభాగాల్లో మెరుగైన వృద్ధిని సాధించిందని ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. గతంలో పెట్టిన పెట్టుబడులు ఇప్పుడు ప్రయోజనాలు లభిస్తున్నాయని, ఈ ఏడాది తీసుకోనున్న పలు కీలక నిర్ణయాలు భవిష్యత్తు వృద్ధికి దోహదపడనున్నాయన్నారు. గడిచిన త్రైమాసికంలో డిజిటల్ సేవలు అందించడం ద్వారా 1.03 బిలియన్ డాలర్ల(మొత్తం ఆదాయంలో 33.8 శాతం వాటా) ఆదాయం సమకూరింది. గతేడాదితో పోలిస్తే 41.1 శాతం పెరుగుదల కనిపించింది. డాలర్ రూపంలో కంపెనీ నికర లాభం 1.7 శాతం పెరిగి 581 మిలియన్ డాలర్లకు చేరుకోగా, ఆదాయం 9.1 శాతం ఎగబాకి 3.06 బిలియన్ డాలర్లుగా నమోదైంది. గడిచిన త్రైమాసికంలో సంస్థ 1.5 బిలియన్ డాలర్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు కంపెనీ సీవోవో ప్రవీణ్ రావు ఈ సందర్భంగా తెలిపారు. అత్యధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్న డిజిటల్ సేవలు, కోర్ సేవలు ఆటోమేషన్‌తో వినియోగించడంతో ఉద్యోగ కల్పనపై తీవ్రస్థాయిలో ప్రభావం పడుతున్నదన్నారు. మార్చి 31తో ముగిసిన



మూడు నెలల్లో నికరంగా 2,622 మంది సిబ్బంది చేరడంతో మొత్తం సంఖ్య 2.28 లక్షలకు చేశారు. నాలుగో త్రైమాసికంలో ఆశాజనక ఆర్థిక ఫలితాలను ప్రకటించిన ఇన్ఫోసిస్‌కు పూర్తి ఏడాదికిగాను నిరాశ తప్పలేదు. 2018-19లో కంపెనీ నికర లాభం 3.9 శాతం క్షీణించి రూ.15,410 కోట్లకు పడిపోయింది. ఆదాయంలో మాత్రం 17.2 శాతం పెరిగి రూ.82,675 కోట్లకు చేరుకున్నది. డాలర్ రూపంలో కంపెనీ నికర లాభం 11.5 శాతం క్షీణించి 2.2 బిలియన్ డాలర్లకు పరిమితమవగా, ఆదాయం మాత్రం 7.9 శాతం ఎగబాకి 11.7 బిలియన్ డాలర్లకు చేరుకున్నది. ఆర్థిక ఫలితాలు దూసుకుపోయినప్పటికీ గైడెన్స్‌లో మాత్రం సంస్థ నిరాశపరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆదాయ వృద్ధి 7.5 శాతం నుంచి 9.5 శాతం మధ్యలో ఉంటుందని గైడెన్స్‌లో పేర్కొంది. అక్టోబర్ త్రైమాసికపు ఫలితాలను విడుదల చేసే సమయంలో ఆదాయంలో వృద్ధి 8.5 శాతం నుంచి 9 శాతం మధ్యలో ఉంటుందని అంచనావేసింది. కానీ ప్రస్తుత పరిస్థితులు మార్పు లు రావడం, డాలర్‌తో పోలిస్తే రూపాయి బలపడుతుండటం, ఐటీపై పెట్టే ఖర్చును తగ్గించుకోవడానికి కార్పొరేట్ సంస్థలు మొగ్గుచూపడం ఇందుకు కారణమని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. 2019-20లో కంపెనీ ఆపరేటింగ్ మార్జిన్స్ 21-23 శాతం మధ్యలో నమోదవనున్నదని అంచనావేస్తున్నది.

# జెట్ పయనమెటు?

## -చెల్లింపుల్లేకపోతే మూతబడటం ఖాయం?
## -కొత్త ప్రణాళికతో రుణదాతల వద్దకు నిర్వాహకులు

న్యూఢిల్లీ: కష్టాల కడలి నుంచి జెట్ ఎయిర్‌వేస్ గట్టెక్కుతుందా?.. ప్రస్తుతం బ్యాంకర్ల నిర్వహణలో ఉన్న ఈ సంస్థ మనుగడ కొనసాగుతుందా?.. వీటికి సమాధానం దొరుకడం లేదు. ఒకప్పుడు 124 విమానాలతో జాతీయ, అంతర్జాతీయ సేవలందించిన జెట్ ఎయిర్‌వేస్.. ఇప్పుడు 6 విమానాలను మాత్రమే నడుపుతున్నది. అందులో 5 ఏటీఆర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లుండగా, మరో బోయింగ్ 737 విమానం ఉన్నది. ఈ విమానాలు కూడా రేపోమాపో ఆగిపోయే దుస్థితి. తమ వేతన బకాయిలు చెల్లించకపోతే పైలెట్లు సమ్మె చేస్తామని హెచ్చరిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అంతర్జాతీయ విమాన సర్వీసులను జెట్ ఎయిర్‌వేస్ నిలిపివేసింది. ఈ క్రమంలో పైలెట్లు సమ్మెకు దిగితే దేశీయంగా నడుస్తున్న ఆ కాస్త విమానాలూ ఎగురకుండాపోతాయి. దీంతో పైలెట్ల డిమాండ్‌కు జెట్ ఎయిర్‌వేస్ యాజమాన్యం దిగివస్తుందా?.. లేదా?.. అన్నదానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొన్నది.

### సాయం సంగతేంటి?

జెట్ ఎయిర్‌వేస్‌కు రుణాలిచ్చిన రుణదాతలు.. ఇటీవలే తమ రుణాలను ఈక్విటీల్లోకి మార్చి సంస్థలో వాటాలు పొందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే జెట్ ఎయిర్‌వేస్‌లో బ్యాంకర్లకు మెజారిటీ వాటా దక్కగా, సంస్థ ప్రమోటర్ నరేశ్ గోయల్ దంపతులు మైనారిటీ వాటాదారులైపోయారు. జెట్‌లో వాటాలున్న ఎతిహాద్ ఎయిర్‌వేస్ వాటా కూడా పడిపోగా, గోయల్ దంపతులు సంస్థ బోర్డు నుంచి కూడా దిగిపోయిన సంగతీ విదితమే. అయితే ఈ సందర్భంగా జెట్ ఎయిర్‌వేస్‌కు రూ.1,500 కోట్ల సాయం చేస్తామని హామీ ఇచ్చిన బ్యాంకులు.. ఆ మాటను ఇప్పటిదాకా నిలబెట్టుకోలేదు. ఫలితంగా ఇప్పుడు పెనం మీది నుంచి పొయ్యి లో పడ్డట్లైంది జెట్ ఎయిర్‌వేస్ పరిస్థితి. బ్యాంకర్ల సాయంతో పీకల మీదున్న ఆర్థిక సమస్యల్ని పరిష్కరించుకుందామనుకున్న జెట్ ఎయిర్‌వేస్ ఆశలు ఏమాత్రం నెరవేరలేదు. అయితే పైలెట్లు ఇచ్చిన గడువు నేపథ్యంలో కొత్త ప్రణాళికతో సోమవారం రూ.1,500 కోట్ల సాయంపై బ్యాంకర్లతో జెట్ యాజమాన్యం భేటీ కానున్నది.

### మాట తప్పితే అంతే..

ఇచ్చిన హామీని బ్యాంకులు నిలబెట్టుకుంటేనే జెట్ ఎయిర్‌వేస్ బతికేది. లేకుంటే మూతబడటం ఖాయంగానే కనిపిస్తున్నది. చమురు సరఫరా నిలిచి, విమానాలు ఆగి, ఆదాయం లేక సిబ్బందికి జీతాలివ్వలేని దయనీయ స్థితిలో ఉన్న జెట్ ఎయిర్‌వేస్‌కు ఇప్పుడు ప్రాణం పోసేది బ్యాంకర్లే మరి. దాదాపు నెల రోజుల కిందటే తక్షణ సాయం కింద రూ.1,500 కోట్లు అందిస్తామన్న బ్యాంకర్లు.. ఇప్పటిదాకా ఆ పని చేయకపోవడంతో ఇప్పుడు జెట్ యాజమాన్యానికి గుబులు పట్టుకున్నది. ముఖ్యంగా ఇటీవల జెట్‌లోని తమ వాటాలను విక్రయానికి పెడితే స్పందన కానరాకపోవడంతో బ్యాంకర్లు యూటర్న్ తీసుకున్నారా? అన్న అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి. అయితే ఎయిర్‌లైన్స్‌లో 75 శాతం వరకు వాటా విక్రయానికి కొత్త ఇన్వెస్టర్ల కోసం చూస్తున్న బ్యాంకులు.. వచ్చే నెల 7కల్లా బిడ్డర్లను ఎంపిక చేయాలని చూస్తున్నాయి.

### భవిష్యత్తుపై సమాలోచనలు

ఓవైపు బ్యాంకులతో జెట్ యాజమాన్యం భేటీ అవుతుంటే.. మరోవైపు తమ భవిష్యత్ కార్యాచరణ కోసం సంస్థ ఉద్యోగులు కూడా సమావేశమవుతున్నారు. ముంబైలోని జెట్ ఎయిర్‌వేస్ ప్రధాన కార్యాలయం వద్ద కలిసి ఓ నిర్ణయానికి రానున్నారని సమాచారం.

నేషనల్ ఏవియేటర్స్ గిల్డ్ (నాగ్) ఆధ్వర్యంలో పైలెట్లు ఆందోళనకు దిగే అవకాశాలున్నాయని తెలుస్తున్నది. జెట్ ఎయిర్‌వేస్‌లో 1,500లకుపైగా పైలెట్లున్నారు.

వీరిలో దాదాపు 1,100 మందికి నాగ్‌లో సభ్యత్వం ఉన్నది. సంస్థలో పనిచేస్తున్న 16 వేల మంది సిబ్బందికి జనవరి, ఫిబ్రవరి జీతాలను ఇవ్వలేకపోయిన జెట్ ఎయిర్‌వేస్.. మార్చి నెల జీతాన్నీ ఇంతవరకు ఇవ్వలేదు. ఇప్పటికే ముంబై, ఢిల్లీ విమానా శ్రయాల్లో జెట్ ఉద్యోగులు నిరసనలు తెలిపిన విషయం తెలిసిందే.

### జెట్‌కు రాజశ్రీ గుడ్‌బై

తమ స్వతంత్ర డైరెక్టర్ రాజశ్రీ పతి రాజీనామా చేసినట్లు ఆదివారం జెట్ ఎయిర్‌వేస్ తెలిపింది.

ఈ నెల 13 నుంచే ఆమె రాజీనామా వర్తిస్తుందని ప్రకటించింది. వ్యక్తిగత కారణాలు, ఇతరత్రా పనుల నిమిత్తమే ఆమె జెట్ ఎయిర్‌వేస్ బోర్డు నుంచి తప్పుకున్నట్లు స్టాక్ మార్కెట్లకు స్పష్టం చేసింది. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ నేత ృత్వంలోని బ్యాంకర్ల కూటమి చేతుల్లో జెట్ ఎయిర్‌వేస్ ప్రస్తుతం నడుస్తున్నది తెలిసిందే.

# సొంత యజమానినే చంపేసిన పక్షి



మనం సాధారణంగా కుక్కలను, పిల్లులను, కోళ్లను, పక్షులను పెంచుకుంటుంటాం. కొన్నింటినీ డబ్బు కోసం పెంచినా.. మరి కొన్నింటిని పెట్స్‌గా కూడా పెంచుకుంటాం. మనం ఎంతో కష్టపడి.. మేత వేసి పెంచుకునే జంతువులు మనల్నే చంపడానికి ప్రయత్నిస్తే ఎలా ఉంటది. యూఎస్‌లోని ఫ్లోరిడాలో అదే జరిగింది. తన సొంత ఓనర్‌నే చంపేసింది ఓ పక్షి. దాని పేరు కాస్సోవరీ. అది చాలా పెద్దగా ఉంటుంది. అచ్చం ఈము పక్షిలా ఉంటుంది. కాకపోతే అది ప్రపంచంలోనే అత్యంత డేంజర్ పక్షి అట. ఆస్ట్రేలియా, పపువా న్యూ గెనియాలో ఈ జాతి పక్షులు ఎక్కువగా ఉంటాయట. ఫ్లోరిడాలోని గేన్స్‌విల్లేకు చెందిన వ్యక్తి ఈ పక్షిని పెంచుతున్నాడట. అయితే.. దాని దగ్గరికి ఆయన వెళ్తున్న క్రమంలో కింద పడ్డారట. దీంతో వెంటనే ఆ పక్షి అతడిపై దాడి చేసి తన పంజాతో రక్కిందట. దీంతో ఆ వ్యక్తికి తీవ్ర గాయాలై మృతి చెందినట్లు వైల్డ్‌లైఫ్ అధికారులు వెల్లడించారు.

ఈ పక్షులు దాదాపు 2 మీటర్ల(6 ఫీట్లు) వరకు పెరుగుతాయి. 60 కిలోల బరువు వరకు పెరుగుతాయి.

నల్లటి ఈకలు, నీలి రంగు తల, మెడను కలిగి ఉంటుంది ఈ పక్షి. సాన్ డియెగో జూ వెబ్‌సైట్ ప్రకారం.. ఈ పక్షులు ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన పక్షులట. ఎందుకంటే.. వీటి గోర్లు 10 సెంటీమీటర్ల వరకు పెరుగుతాయట. వాటి దగ్గరికి ఎవరు వెళ్లినా వాటి గోళ్లతో రక్కి చంపేస్తాయట. వీటిని తినడం కోసం కాకున్నా.. వాటి జాతిని రక్షించడం కోసం పెంచుతుంటారట.

# భయపెట్టడానికి సిద్ధం!



పంజాబీ సోయగం తమన్నా కెరీర్ జోరుగా సాగిపోతున్నది. తెలుగు, తమిళ భాషల్లో వరుస ఆఫర్లతో దూసుకుపోతున్నదీ సుందరి. వైవిధ్యమైన కథాంశాల్ని ఎంచుకుంటూ నటిగా తన ప్రతిభాపాటవాల్ని చాటాలని తపిస్తున్న ఈ అమ్మడు తాజాగా తమిళంలో ఓ హారర్‌కామెడీ సినిమాకు ఓకే చెప్పింది.

వివరాల్లోకి వెళితే..తాప్సీ ప్రధాన పాత్రలో తెలుగులో రూపొందిన ఆనందోబ్రహ్మ చిత్రం చక్కటి విజయాన్ని సాధించింది. హారర్, కామెడీ, సెంటిమెంట్ అంశాలతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. తాజాగా ఈ సినిమాను తమిళంలో రీమేక్ చేస్తున్నారు. ఇందులో తమన్నా కథానాయికగా నటించనుందని సమాచారం.

కథ నచ్చడంతో ఈ సినిమాలో భాగమవడానికి తమన్నా సుముఖంగా ఉందని చెబుతున్నారు.

ఆనందోబ్రహ్మ చిత్రంలో దెయ్యం పాత్రలో నటించింది తాప్సీ. ఇప్పుడు అదే పాత్రను తమన్నా తమిళంలో పోషించనుంది. ప్రస్తుతం తమన్నా తెలుగులో సైరా నరసింహారెడ్డి దటీజ్ మహాలక్ష్మి చిత్రాల్లో నటిస్తున్నది. అభినేత్రి-2 త్వరలో విడుదలకు సిద్ధమవుతున్నది.

## చిత్రభాను

# హాలీవుడ్‌కు మనం ఫాలోవర్స్ మాత్రమే!



**హాస్యనటుడి బాడీలాంగ్వేజ్ కామెడీగా కనిపించాలనే ముద్ర ప్రేక్షకుల మనసుల్లో బలంగా నాటుకుపోయింది. సిక్స్‌ప్యాక్‌లతో హాస్య నటుడు వినోదాన్ని పండిస్తే చూడరు. అందుకే ఫిట్‌నెస్ గురించి ఆలోచించడం మానేశాను అని అన్నారు సునీల్. ఒకప్పుడు తెలుగు చిత్రసీమలో అగ్ర హాస్యనటుల్లో ఒకరిగా పేరు తెచ్చుకున్న ఆయన ఆ తర్వాత హీరోగా మారారు. కథానాయకుడిగా వరుస పరాజయాలు పలకరించడంతో ఇటీవలే హాస్యనటుడిగా తిరిగి పునరాగమనం చేశారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం చిత్రలహరి. ఈ సినిమాతో పాటు తన కెరీర్ గురించి సునీల్ పాత్రికేయులతో ముచ్చటించారు. ఆ విశేషాలివి..**

**చిత్రలహరి కథలో మీ జీవితాన్ని చూసుకున్నారా?**

-సినిమాలో కథానాయకుడి పాత్ర మాదిరిగానే నా జీవితం మొదలైంది. సినిమాల్లోకి వెళతానంటే ఇంట్లో వాళ్లు వెన్నుతట్టి ప్రోత్సహించారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తే మంచి పాత్రలు వస్తాయని కొన్నాళ్లు ఆ పనిచేశాను. ఆ సమయంలో స్నేహితులు, బంధువులంతా అసిస్టెంట్‌డైరెక్ట్‌గా పనిచేయడానికే హైదరాబాద్ వెళ్లావా అని విమర్శించారు. ఆ విమర్శల్ని తట్టుకుంటూ నిలబడ్డాను కాబట్టే ఈ స్థాయికి చేరుకున్నాను.

**సాయితేజ్‌తో తొలిసారి సినిమా చేశారు? ఆ అనుభవం ఎలా ఉంది?**

-తేజ్ సినిమాల్లోకి రాకముందే అతడితో పరిచయం ఉంది. సినిమా షూటింగ్‌లు చూడటానికి వచ్చినప్పుడు నిన్ను హీరోగా పెట్టి ఎప్పటికైనా సినిమా చేస్తాను అని అతడితో అనేవాణ్ణి. దర్శకుడిగా కాకపోయిన అతడితో కలిసి సినిమా చేయడం ఆనందంగా ఉంది

**మీ సంతోషాల్ని, బాధల్ని ఎవరితో ఎక్కువగా పంచుకుంటారు?**

-ఇంకెవరు త్రివిక్రమ్‌తోనే. సమస్యలు, బాధలు ఏవైనా తనతోనే పంచుకుంటాను. స్నేహితుడిగానే కాకుండా త్రివిక్రమ్‌లో గొప్ప టీచర్ ఉన్నాడు.సమస్యల్లో ఉన్నవారిలో ధైర్యాన్ని నింపుతాడు. కష్టాన్ని తీసేసి కాన్ఫిడెంట్‌ను ఇస్తాడు. సినిమా అవకాశాల కోసం కష్టాలు ఎదుర్కొన్న సమయంలో ఇద్దరం ధైర్యంగా బతికాం.

**సినిమాల్లోకి రాకముందు నుంచి త్రివిక్రమ్‌తో పరిచయం ఉందా?**

-స్కూల్‌లో త్రివిక్రమ్ నా సీనియర్. భీమవరంలోని డీఎన్‌ఆర్ కాలేజీలో కలిసి చదువుకున్నాం. చిన్నతనం నుంచి అతడితో స్నేహం ఉంది. అవకాశాల కోసం తొలుత ఒక్కడినే హైదరాబాద్ వచ్చి ప్రయత్నించాను. అవి వర్కవుట్ కాకపోవడంతో ప్రతిభ ఉన్నవాళ్లు నా తోడుగా ఉంటే బాగుంటుందనిపించింది. అలా త్రివిక్రమ్ నాకు తోడయ్యాడు.

**సినీ పరిశ్రమలో మిమ్మల్ని బాధపెట్టిన సంఘటనలు ఉన్నాయా?**

-ప్రస్తుత సమాజంలో ఓడిపోతే మనల్ని బాధపెట్టేవారు ఎక్కువగా ఉంటారు. విజయం సాధిస్తే పొగిడేవారు పెరుగుతారు. బాధలు పడనివారు ఎవరూ ఉండరు. మేము మిమ్మల్ని బాధపెడతాం నువ్వు మాత్రం నవ్వించాలనే ధోరణి పెరిగిపోయింది. నేను చనిపోయానని ఓ వైబ్‌సైట్ న్యూస్‌రాసి డబ్బులు సంపాదించింది. వ్యూస్ కోసం అలా చంపడం సరికాదు. ఎవరిని ఏడిపించి నేను డబ్బులు సంపాదించడం లేదు. నవ్విస్తూ సంపాదిస్తున్నాను కాబట్టి గర్వపడుతున్నాను

**యాక్షన్ ఇమేజ్ కోసం ప్రయత్నించడం వల్లే హీరోగా రాణించలేకపోయారని అనుకోవచ్చా?**

-ఓ అగ్ర దర్శకుడి సలహాతో ఇతర హీరోలకు భిన్నంగా యాక్షన్ కామెడీ సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నాను. హాస్యనటుడిగా సినిమాలు చేస్తూనే నా శైలికి సరిపోయే కథలు వస్తే హీరోగా నటించాలని అనుకున్నాను. కానీ ఆ సమయంలో నేను హాస్యనటుడిగా చేయననే ఆలోచనతో అలాంటి పాత్రల కోసం నన్ను అడగటం అందరూ మానేశారు. కామెడీ పాత్రలు చేయననే మాట నేనెప్పుడు చెప్పలేదు.

**విదేశీ సినిమాల్ని బాగా చూస్తారా?**

-మన సినిమాలన్నీ కాపీయే. కథల నుంచి సాంకేతిక పరిజ్ఞానం వరకు హాలీవుడ్‌లో వచ్చిన తర్వాతే ఇక్కడకు వస్తాయి. అంతేకానీ ఇక్కడ నుంచి హాలీవుడ్‌కు వెళ్లడం ఉండదు. మనం ఫాలోవర్స్ మాత్రమే.

**హాస్యనటుడిగా మీ స్థానం పదిలంగానే ఉందని అనుకుంటున్నారా?**

-మిలియన్ డాలర్ల ప్రశ్న అది. భవిష్యత్తు ఎలా ఉంటుందో ఎవరూ చెప్పలేరు. ప్రస్తుతం తెలుగు సినీ పరిశ్రమలో నలభై ఆరు మంది కమెడీయన్స్ ఉన్నారు. ఇక్కడ ఎవరి స్థానం శాశ్వతం కాదు. నేను హీరోగా మారిన ఈ పదేళ్లలో చాలా మంది హాస్యనటులు సినీ పరిశ్రమలోకి వచ్చారు. అద్భుతంగా నటిస్తున్నారు. వారి ట్రెండ్‌ను అందుకోగలిగి, కొత్తదనం చూపిస్తే ఉంటాను.

**హీరోగా మళ్లీ నటిస్తారా?**

-ఆ ఆలోచనైతే లేదు. హీరోగా చేయమని ఇద్దరూ నిర్మాతలు అడ్వాన్సులు ఇచ్చారు. వారితో చేయననే చెబుతున్నాను. కానీ ఎప్పటికైనా మీతో కామెడీ సినిమా చేస్తామని వారు అంటున్నారు.

**ప్రస్తుతం చేస్తున్న సినిమాలేవి?**

-త్రివిక్రమ్, అల్లు అర్జున్‌తో పాటు రవితేజ, వీఐ ఆనంద్ కలయికల్లో వస్తున్న సినిమాల్లో నటిస్తున్నాను. అలాగే పెద్ద హీరోతో ఓ సినిమా చేయబోతున్నాను. ఈ సినిమాతో నా కల నెరవేరబోతున్నది.

**హీరోగా పనిచేసినప్పుడు సినిమాల్లో ఎక్కువ జోక్యం చేసుకున్నారనే విమర్శలు వచ్చాయి?**

-నేను చేసిన కొన్ని సినిమాల కోసం సొంత డబ్బులు ఖర్చుపెట్టి రచయితల్ని తీసుకొచ్చాను. వారి చేత పనిచేయించుకున్నాను. నా కష్టంతో హిట్టు వచ్చిన తర్వాత సినిమాల్లో నేను ఎక్కువ జోక్యం చేసుకున్నానని కొందరు అబద్ధాలు చెప్పారు. అలా అబద్ధాలు చెప్పిన వారు మళ్లీ హిట్లు ఇవ్వలేదు.

**హాస్యనటుడిగా పునరాగమనం చేసిన తర్వాత కెరీర్ ఎలా ఉంది?**

-హీరోగా అయితే సంవత్సరానికి ఒకసారి కనిపిస్తాను. అదే హాస్యనటుడిని అయితే నెలకు నాలుగైదు సార్లు ప్రేక్షకుల ముందుకు రావచ్చు. కమెడియన్లకు హీరో స్థాయిలో పారితోషికం ఇవ్వరు. అందుకే హాస్యనటుడి కంటే ఒక అడుగు కిందికి దిగే పారితోషికం తీసుకుంటున్నాను.

# అప్పన్న కల్యాణము చూతము రారండి

**రథోత్సవము రాత్రి 8 గంటలకు**
**కళ్యాణోత్సవం రాత్రి 9.30 గం.లకు**
**భారీ ఏర్పాట్లు చేసిన సింహాచలం దేవస్థానం**



సింహాచలం :ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో నేడు జరగనున్న స్వామివారి వార్షిక కల్యాణోత్సవానికి సింహగిరి అంతా సుందరంగా ముస్తాబైంది. విద్యుత్ దీపాల కాంతులతో అప్పన్న రాజ గోపురం ధగద్ధగాయమానంగా మెరిసిపోతోంది. భక్తులకోసం అధికారులు సకల ఏర్పాట్లు సిద్ధం చేసారు. కళ్యాణం జరిగే ప్రధాన వేడుక నృసింహ మండపంలో భారీ సెట్టింగులతో కన్నులకు ఇంపుగా అలంకరిస్తున్నారు. ప్రతీఏటా జరిగే ప్రధాన ఉత్సవాల్లో స్వామివారి కళ్యాణమహోత్సవం అత్యంత ప్రధానమైనది. ఈ కళ్యాణమహోత్సవానికి దేశం నలుమూలలనుండి వేలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. కల్యాణానికి ముందు జరిగే రధయాత్ర ఎంతో విశిష్టతమైనది . ఈ రధయాత్ర మంగళవారం రాత్రి 8:00గం లకు ప్రారంభమవుతుంది . సింహగిరి మాడ వీధులలో వేలాదిమంది భక్తులు రథం లాగుతూ పరవశిస్తుంటారు. భక్తులతో సింహగిరి అంతటా హరినామస్మరణతో మారుమ్రోగిపోతుంది . ఈ సందర్భంగా స్వామి రథానికి రకరకాల రంగులను అద్ది అందంగా ముస్తాబు చేసారు .మత్స్యకార వంశానికి చెందిన కొండవలస లక్ష్మణరావు రధాన్ని అధిరోహించి రథసారధిగా వ్యవహరించనున్నారు . ఈ సందర్భంగా కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులకోసం నృసింహ మండపంలో అన్ని ఏర్పాట్లు చేశారు . రాష్ట్ర ప్రభుత్వం తరుపున అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోకగజపతి రాజు పట్టు వస్త్రాలు , తలంబ్రాలు సమర్పించనున్నారు . అన్ని శాఖలకు చెందిన అధికారుల సమన్వయంతో ఉత్సవం ఘనంగా నిర్వహిస్తామని దేవస్థానం కార్యనిర్వహణాధికారి కోడూరి రామచంద్రమోహన్ తెలిపారు .

నగర పోలీస్ కమిషనర్ మహేష్ చంద్ర లడ్డా ఆధ్వర్యంలో పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. ఈ కల్యాణ మహోత్సవం రాత్రి 9:30 గంటలకు ప్రారంభం కానున్నది. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి తలంబ్రాలు ఉచితంగా పంపిణీ చేయనున్నారు . కల్యాణోత్సవం సందర్భంగా స్వామివారి సుప్రభాత సేవ , ఆరాధన , నిత్యకల్యాణం సేవలను నిలిపివేశారు . ఈ ఐదు రోజులపాటు స్వామివారు ఐదు వాహనాలలో విహరించనున్నారు.



### ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే
# రౌడీ షీటు తెరుస్తా



అనకాపల్లి : ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే రౌడీ షీటు తెరుస్తానని, అనకాపల్లి డిఎస్పీ ప్రసాద్ హెచ్చరించారు. రాష్ట్రం లో ఎన్నికలు ముగిసిన కోడ్ మాత్రం మే 23 లేక జూన్ 1 వరకు కొనసాగుతుంది సోమవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లి సబ్ డివిజన్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు, మా పోలీస్ డిపార్ట్ మెంటుకి ప్రజలంతా సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్ పి ఆదేశాలు మేరకు ప్రజలకు కొన్ని నియమాలు వివరించేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చాలా మంది ప్రజలు ఎన్నికలు అయిపోయాయి కనుక మనం ఎలా ఐన ఉండవచ్చు అని అనుకుంటే పొరపాటేనని డిఎస్పి అన్నారు. ఎందుకంటే ఎన్నికల కోడు మే 23 వరకు ఉందని ఈ ఎన్నికల కోడ్ను ఎవరైనా ఉల్లంఘిస్తే వారు ఎంతటి వారురైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు ఇది ప్రజలంతా గమనించాలి అని కోరారు. అనకాపల్లి సబ్డివిజన్ పరిధిలో 4500 మందిపై కేసులు బైండోవర్ చేశామని వీరు ఈ ఎన్నికల కోడ్ను ఉల్లంఘిస్తే వారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. అలాగే ఈ 4500 ముంది నుంచి 50000 వేల నుంచి 100000 రూపాయల వరకు వారి దగ్గర నుంచి బైండవర్ చేశామని ఈ ఎన్నికల సమయంలో ఏ చిన్న కేసు వారిపై నమోదు అయిన ఆ మొత్తం సొమ్మును గవర్నమెంట్ కి ఎమ్మార్వో ద్వారా అందజేస్తామని ఆయన అన్నారు. అలాగే సబ్ డివిజన్ పరిధిలో ఎన్నికల సమ యంలో సుమారుగా 5000000 రూపాయలు సీజ్ చేశామని అంతేకాకుండా 375 ఎక్సైజ్ కేసులు పెట్టామని అదేవిధంగా బెల్టు షాపు నిర్వహిస్తున్న వారిపై 107 కేసు పెట్టడం జరిగిందని ఈ బెల్టు షాపు నిర్వహిస్తున్న వారు మరలా తప్పు చేస్తే వారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని హెచ్చ రించారు ఈ సమావేశంలో టౌన్ సీఐ తాతారావు, రూరల్ సీఐ రామచంద్రరావు, రూరల్ ఎస్సై ఆదినారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

- పార్టీలకతీతంగా ప్రజా సమస్యలు పరిష్కరించండి
- వైఎస్ఆర్ సీపీ జెండా ఎగురవేయడం ఖాయం
- దేవుని దయ, ప్రజల ఆశీస్సులు మనపై ఉన్నాయి
- ఓటరు మహాశయులు విజ్ఞతతో ఓటు హక్కును వినియోగించుకున్నారు
- ఉత్తరంలో వార్డు అధ్యక్షులు సీనియర్ నాయకులతో కేకే రాజు సమీక్ష



విశాఖ సిటీ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గం అభ్యర్థి కెకె రాజు ఆనతి కాలంలోనే అందరిని ఆకట్టుకోగలిగారు. గత సంవత్సరం జూన్ 25వ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్తగా భాద్యత తీసుకున్న రోజు నుండి నియోజకవర్గంలో నాయకులతో తరుచుగా సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ నియోజకవర్గలో ఎటువంటి సమస్యలున్న వెంటనే స్పందించి పరిష్కారానికి కృషి చేస్తూ ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమై వైస్సార్ కాంగ్రెస్ నియోజకవర్గ లో బలమైన నాయకుడిగా ఎదిగి అటు అధిష్టానం, ఇటు ప్రజలు మెప్పు పొందారు. జరిగిన ఎన్నికల్లో గెలుపుపై దీమా వ్యక్తంచేశారు. ఎన్నికల అనంతరం కూడా అదే ధోరణిలో ప్రతి రోజు కార్యకర్తలతో తరుచుగా సమావేశాలు నిర్వహిస్తూ నియోజకవర్గ లో జరిగే ప్రతీ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గంలోని వార్డు అద్యక్షులు, సీనియర్ నాయకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గంలోని పార్టీలకతీతంగా స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కార దిశగా ప్రయత్నాలు చేయాలని నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి కేకే రాజు సమీక్ష నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు నియోజకవర్గంలోని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడమే లక్ష్యంగా నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికల రచన చేయాలని కేకే రాజు కోరారు. ఎన్నికలకు ముందు నియోజకవర్గ వార్డు అధ్యక్షులు, ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, బూత్ కమిటీలు ఏ విధంగా మమేకమై పార్టీ అభివృద్ధికి కృషి చేశారో అదే విధంగా ఇకనుండి కూడా అన్ని వర్గాల వారూ సమన్వయంగా పని చేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేవుని దయ, ప్రజల ఆశీస్సులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై ఉన్నాయని, ప్రజలందరి మద్దతుతో రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని, జన నేత జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఉత్తర నియోజకవర్గంలో వైఎస్ఆర్ సీపీ జెండా ఎగురవేయడం ఖాయమని, ప్రత్యర్థులు ఎన్ని కుట్రలు, కుతంతాలు పన్నినా, ఎంతటి ధనాన్ని ఎరగా చూపించినా, ఓటరు మహాశయులు విజ్ఞత కలిగిన వారై వైఎస్ఆర్ సీపీకి పట్టం కట్టబోతున్నారని కేకే రాజు తెలియజేశారు. ఏప్రిల్ 23న ప్రకటించబోయే ఎన్నికల ఫలితాలలో మెజార్టీ పై ఒక అంచానకి వచ్చారు. అలాగే ఆదివారం నాడు జరిగిన అంబేత్కర్ జయంతి, శ్రీరామ నవమి వేడుకల్లో చురుకుగా పాల్గొని కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. సోమవారం జరిగిన సమావేశంలో బాణాల శ్రీను, పైడి రమణ, సేనాపతి అప్పారావు రాయుడు శ్రీను, షైక్ జుబేర్, గుజ్జు వెంకటరెడ్డి, కె.పి.రత్నాకర్, కొణతాల రేవతిరావు, అబ్బాస్, విశ్వనాధ రాజు, కె.చిన్నా, బి.గోవింద్, నంబాళ రాజేష్, శైలేష్,, సీపాన రాము, తదితరులు పాల్గొన్నారు.






### ఏప్రిల్ 17 నుంచి శ్రీవారి
## సాలకట్ల వసంతోత్సవాలు...

తిరుమల : తిరుమల శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 17 నుండి 19వ తేదీ వరకు మూడు రోజులపాటు సాలకట్ల వసంతోత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేటట్లుగా ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించడం ఆనవాయితీ. చైత్రశుద్ధ త్రయోదశి రోజు అనగా ఏప్రిల్ 17వ తేదీన ఉదయం 7.00 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ మలయప్ప స్వామివారు నాలుగు మాడ వీధులలో ఊరేగుతారు. అనంతరం వసంతోత్సవ మండపానికి వేంచేపు చేశారు. ఇక్కడ వసంతోత్సవ అభిషేక నివేదనలు పూర్తియిన అనంతరం తిరిగి ఆలయానికి చేరుకుంటారు. రెండవ రోజు ఏప్రిల్ 18న శ్రీ భూ సమేత శ్రీ మలయప్పస్వామి వారు ఉదయం 8.00 నుండి 9.00 గంటల వరకు బంగారు రథాన్ని అధిరో హించి తిరుమాడ వీధులలో ఊరేగుతారు. అనం తరం వసంత మండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు.

చివరి రోజు ఏప్రిల్ 19న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి వారితో పాటుగా శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవర్లు, రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగి సాయంకాలానికి ఆలయానికి చేరుకుం టారు. ఈ సందర్భంగా ప్రతి రోజు మధ్యాహ్నం 2.00 నుండి 4.00 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. కాగా ప్రతి రోజు సాయంత్రం 6.00 నుండి 6.30 గంటల వరకు ఆస్థానం ఘనంగా నిర్వహిస్తారు.

# సీఈసీని కలిసిన వైఎస్సార్ సీపీ నేతలు



న్యూఢిల్లీ : ఎన్నికల నిర్వహణలో భాగంగా రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిశారు. రాష్ట్రంలో టీడీపీ సృష్టిస్తున్న అరాచకాలు, ఆపద్ధర్మ ప్రభుత్వం చేస్తున్న కొత్త అప్పుల గురించి ఫిర్యాదు చేశారు. ఈసీ నియమావళిని ఉల్లంఘిస్తున్న టీడీపీపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఈవీఎంలకు కేంద్ర బలగాలతో రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వైఎస్సార్ సీపీ నేతలు విజయసాయిరెడ్డి, బొత్స సత్యనారాయణ, వేమిరెడ్డి, బాలశౌరి, సి. రామచంద్రయ్య, అవంతి శ్రీనివాస్, బుట్టా రేణుక సీఈసీని కలిసి ఫిర్యాదు చేశారు.







Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com